అనుదినం... జనస్వరం

మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- 12 రకాల మౌళిక సదుపాయాల కల్పన
- వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న విద్యార్థులు
- ఉచితంగా యూనిఫామ్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్
- నైపుణ్యం కల్గిన ఉపాధ్యాయుల చేత ఉత్తమ బోధన
- అనుమతి లేకుండా స్కూల్స్ నడిపితే కఠిన చర్యలు
- నవతెలంగాణతో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్ని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట 12 రకాల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పనులు చేపడుతుంది. వంద శాతం ఉత్తీర్ణం సాధించేందుకు ప్రణాళికబద్ధమైన కృషి కొనసాగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన కొనసాగుతుంది. విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫామ్స్, పాఠ్య, నోట్ పుస్తకాల్ని అందజేయబడుతుంది. మధ్యాహ్న భోజన వసతి కలదు. మంచినీటి వసతి, కంప్యూటర్, ప్రయోగశాలలు ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం త్వరలోనే డీఎస్సీ నిర్వహించనుంది. జిల్లాలో అనుమతి పొందకుండా ప్రయివేట్ స్కూల్స్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. యూనిఫామ్స్, పుస్తకాలు విక్రయించకూడదు. జయశంకర్ బడిబాట పేరిట బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించే కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికబద్ధమైన కార్యాచరణను రూపొందించామని సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ: జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌళిక సదుపాయాల కల్పన కోసం చేపట్టిన పనుల ప్రగతిని వివరించండీ..?

డీఈఓ: జిల్లాలో 1239 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిని కార్పొరేట్ విద్యా సంస్థలక ధీటుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పనులు చేపట్టింది. మొదటి విడతలో 441 స్కూళ్లను ఎంపిక చేసి 12 రకాల పనుల్ని గుర్తించడం జరిగింది. ఇప్పటికే 138 స్కూల్స్‌లో వంద శాతం పనులు పూర్తయ్యాయి. మిగతా స్కూల్స్‌లో పనులు వివిద దశల్లో కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాగానే మిగతా పనులు కూడా పూర్తవుతాయి. దశల వారిగా మిగతా స్కూల్స్‌లోనూ పనులు ప్రారంభించబడతాయి. అదనపు తరగతి గదులు, ప్రహారీగోడ, మరుగుదొడ్లు, మంచినీటి వసతి, కరెంట్, భవనాలకు రంగులు, ప్రయోగశాల, కంప్యూటర్ ల్యాబ్, పర్నీచర్, వసతి గదులు, ఆట వస్తువులు, ప్యాన్స్, బెంచీలు, వంట గదులు, ఆట వస్తువులు ఇలాంటి సదుపాయాలు కల్పించేందుకు పనుల్ని చేపట్టడం జరుగుతుంది. ముఖ్యంగా విద్యార్థినీలకు సరిపడ మరుగుదొడ్లను నిర్మించే పనుల్ని ప్రాధాన్యతా క్రమంలో చేపడుతున్నాం.

నవతెలంగాణ: జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలలు ఎన్ని ఉన్నాయి.

డీఈఓ: జిల్లా వ్యాప్తంగా 1239 ప్రభుత్వ పాఠశాలున్నాయన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నోత, ఉన్నత పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో 1.20 లక్షల మంది వరకు విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. అదే విధంగా జిల్లాలో 10 మోడల్ స్కూల్స్, 17 కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలు, రెండు టీఎస్ రెసిడెన్షియల్ స్కూల్స్, 11 బీసీ వెల్ఫేర్ స్కూల్స్, 11 ఎస్సీ వెల్ఫేర్ స్కూల్స్, 6 ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్, రెండు ఎస్టీ ఆశ్రమ పాఠశాలలు, 12 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయన్నారు. ప్రయివేట్ రంగంలోనూ 179 పాఠశాలలు, రెండు ఎయిడెడ్ పాఠశాలలున్నాయని తెలిపారు.

నవతెలంగాణ: జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులెన్ని..? పనిచేస్తున్న వారు..? ఖాళీలెన్ని..?

డీఈఓ జిల్లా వ్యాప్తంగా 6016 ఉపాధ్యాయ పోస్టులు మంజూరయ్యాయి. ప్రస్తుతం 5039 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మరో 977 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం

ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేసేందుకు డీఎస్సీ నిర్వహించనుంది. ఇప్పటికే జిల్లాలో ఖాళీ పోస్టుల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే ఉపాధ్యాయ పోస్టుల్ని భర్తీ చేయనున్నారు.

నవతెలంగాణ: విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం కావాల్సిన పాఠ్య, నోట్ పుస్తకాలు ఎన్ని..? ఇప్పటి వరకు సరఫరా చేసింది ఎంత..?

డీఈఓ: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాల్ని పంపిణీ చేస్తుంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో 759903 పాఠ్యపుస్తకాలు కావాలి. ఇప్పటి వరకు జిల్లాకు అన్ని పాఠ్యపుస్తకాలు రావడంతో పాఠశాలలకు కూడా రవాణా చేశాం. విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం కూడా జరుగుతుంది. 614703 నోట్ బుక్స్ కావాల్సి ఉండగా అన్ని పుస్తకాలు కూడా సరఫరా కావడంతో పాఠశాలకు చేరవేశాం. పాఠశాలల పున ప్రారంభం నాటికే పాఠ్య, నోట్ పుస్తకాలు పాఠశాలలకు చేరాయి.

2 లో...

మానసిక ఒత్తడికి లోనవుతున్న చిన్నారులు

అతి చిన్నవయస్సులోనే మితిమీరిన విద్యాభారంతో



నవార్యోదయంతో లేవటం దబదబా స్నానం గబగబా భోజనం ఒక చేత బాక్స్ లు మరో చేత బ్యాగ్ లు ఒకవైపు రాత మరోవైపు పుస్తకాల మోత బస్సుకోసం పరుగులు స్కూల్లో స్టడీ ఆవర్స్ ఇంట్లో హోమ్ వర్క్ చదువుకోసం సాధింపులు మార్కులు కోసం వేధింపులు ర్యాంక్ లకై గాలింపులు తెలియకుండానే పసివయస్సులోనే పరీక్షల పోరాటం భవిష్యత్ ఆశయాల ఆరాటలతో అమ్మా నాన్నల స్వప్న సౌదాల అన్వేషణలు స్కూల్ యాజమాన్యం విచారణలు నిజంగా పసిహృదయాలకు దినమొక గండంగా నడుస్తుంది. తగిన శారీరిక శ్రమలేక మనస్సుకు ఆహ్లాదం లేక చిరుప్రాయంలోనే మనోబలహీనతలకు ఉహించలేని మానసిక ఒత్తడులకు మరియు శారీరిక అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇందుకు తల్లీతండ్రులు పాఠశాలల యాజమాన్యం సమాజం ప్రభుత్వం ఈ విషయాలలో ప్రతి ఒక్కరు బాధ్యతవహించి సంస్కరణ విధానంతో ఆలోచించి చిన్నారులకు నిర్భంద విద్య గాకుండ ఆనందమైన విద్యల నందించి నేటి బాలలే రేపటి వీరులు నేటి పిల్లలే రేపటి పౌరులు చిన్నారుల ఆరోగ్యమే తల్లితండ్రులకు మహాభాగ్యంగా బాలల వికాసమే భవిష్యత్ తరం బంగారు బాటయని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అభ్యుదయ చైతన్య స్ఫూర్తితో ఒక శిశువైద్య నిపుణునిగా పిల్లల భవిత ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను

- డాక్టర్ చైతన్య పెండ్యాల

అత్యుత్తమ బోధనే మా లక్ష్యం



- విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ అద్భుత ఫలితాలు
- నిష్ణాతులైన ఉపాధ్యాయుల అనితర సాధన తోనే సాధ్యం
- శాంతినికేతన్, శ్రీవాణీ పాఠశాలల కరస్పాండెంట్ వెంకటేష్

నవతెలంగాణ - పటాన్ చెరు

విద్యార్థుల ప్రతిభకు సాన పెడుతూ పారిశ్రామిక వాడ లోనే ప్రతిఏటా అత్యున్నత ఫలితాలలో మేటిగా నిలుస్తున్న శాంతినికేతన్, శ్రీవాణి పాఠశాలలు. నిష్టాతులైన ఉపాధ్యాయుల అనితర సాధనతో ఉత్తమ ఫలితాల సాధనలో శాంతినికేతన్, శ్రీవాణి పాఠశాలలు పటాన్‌చెరు పట్టణానికే తలమానికంగా నిలుస్తున్నట్లు శాంతినికేతన్, శ్రీవాణి పాఠశాలల కరస్పాండెంట్ వెంకటేష్ పేర్కొన్నారు. పాఠశాల స్థాపించినప్పటి నుంచి నేటి వరకు మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తూ రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. గత కొన్నేళ్లుగా సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులను అక్కున చేర్చుకున్నట్లు తెలిపారు. పదవ తరగతి 2024 సంవత్సరంలో అత్యధిక గ్రేడ్లు సాధించి 100% ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ప్రకటించిన పది ఫలితాల్లో పటాన్‌చెరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్, జెపి కాలనీలోని శ్రీవాణి ఉత్తమ ఫలితాలను సాధించారు. శ్రీవాణి హై స్కూల్‌కు చెందిన వాసంతి 10 జీపీఏ, అభిషేక 9.5 జిపిఏ, చేహిషిత 9.0 జిపిఏ , శ్రీవాణి హై స్కూల్ కి చెందిన కే లక్ష్మీప్రసన్న 9.8 జిపిఏ, కే సాయి స్పందన 9.5 జిపిఏ, కే మౌనిక 9.5 జిపిఏ, శ్రీనాథ్ నాయక్ 9.5 జీపీఏలు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించామన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న అపారమైన నైపుణ్యాలను వెలికి తీసి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. నిష్టాతులైన ఉపాధ్యాయుల కృషితోనే పది ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, ప్రతిభ కలిగిన అధ్యాపకుల నిరంతర కృషి తమ పాఠశాలల విద్యార్థుల విజయానికి నిదర్శనమన్నారు. ఈ విజయానికి మూల స్తంభాలైన ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

అనుమతులు లేకుండా ప్రవేట్ విద్యాసంస్థలు నడిపిస్తే కఠిన చర్యలు

సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ-సిద్దిపేట

అనుమతులు లేకుండా ప్రవేట్ విద్యాసంస్థలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు. 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ, కస్తూరిబా, గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఇలా అనేక ప్రభుత్వ పాఠశాలలు బాలికలు, బాలుర కోసం ప్రత్యేకంగా ఉన్నాయి. ఎలాంటి ఖర్చు లేకుండా, ఉన్నత చదువులు చదివిన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేట్ పాఠశాలల వైపు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పిస్తే విద్యతోపాటు, క్రీడలు, సామాజిక దృక్పథం, అన్ని అంశాలపైన విద్యార్థులకు అవగాహన కల్పిస్తాం. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం కూడా అందుతుంది. ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, నోట్ బుక్స్ అందిస్తున్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆధునీకరిస్తున్నాము. పదవ తరగతి ఫలితాలలో ప్రవేట్ పాఠశాలలకంటే మెరుగైన ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలోనే వచ్చాయి. 10 జీపీఏ పాయింట్లను చాలామంది విద్యార్థులు సాధించారు. బాసర ట్రిబుల్ ఐటీలో మన జిల్లా విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని ఆ పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులను, ల్యాబ్‌లను, ప్రొజెక్టర్ ద్వారా పాఠాలను బోధించడానికి ఆధునీకరిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, విశాలమైన తరగతి గదులలో ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించే ముందు వాటికి అనుమతులు ఉన్నాయా, ఎన్నో తరగతి వరకు అనుమతులు ఉన్నాయి వంటి విషయాలను తెలుసుకున్న తర్వాతనే వాటిల్లో చేర్పించాలి. 2024-25 విద్యా సంవత్సరానికి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్.

వంద శాతం ఫలితాలే టార్గెట్

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ప్రిన్సిపాల్ సోమేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్లో సాయి జి.డి.ఆర్ ప్రత్యేకంగా విద్యార్థులపై దృష్టి పెడుతున్నారు. ప్రతి ఏటా 10వ తరగతి విద్యార్థులపై శ్రద్ధ చూపుతూ శత శాతం ఫలితాలే టార్గెట్గా విద్యాభ్యాసాన్ని అందిస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో సాయి జిడిఆర్ ప్రత్యేకంగా ఉంటుందని చెప్పాలి. పేద విద్యార్థులకు ప్రోత్సహిస్తూ పదవ తరగతి విద్యార్థులను మెరుగుపరిచేందుకు పాఠశాల యజమాన్యం పగడ్బందీ చర్యలను నిర్ణయాలను తీసుకుంటుంది. చాలామంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పాలి. ఆ తర్వాత 2014లో సాయి జి.డి.ఆర్ పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో కూడా మంచి విద్యా ఫలితాలను అందిస్తుంది. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నిర్వహిస్తూ శత శాతం ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులకు విద్యాభ్యాసాన్ని బోధన పడేలా చేస్తున్నారు. సాయి జిడీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులను తల్లిదండ్రులు చేర్పిన రోజు నుండే తమ పిల్లలకు భావించి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సాయి జి డిఆర్ ఇంగ్లీష్ మీడియంలో ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులు 53 మంది ఉండగా ఏడుగురు టీచర్లను నియమించి విద్యార్థులు శత శాతం సాధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గడిచిన సంవత్సరంలో సాయి జీడిఆర్ ఇంగ్లీష్ మీడియంలో శత శాతం ఫలితాలు సాధించింది. 2023-24 పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సర్వం సిద్ధం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం స్లిప్ టెస్టులు పెట్టేస్తూ వారికి మెరుగైన విద్యార్థిని విద్యార్థులు తీర్చిదిద్దుతున్నారు. పాఠశాలలో బాల బాలికలకు వేరువేరుగా మౌలిక సదుపాయాలు విశాలమైన తరగతి గదులు ఉన్నాయి. చదువుతోపాటు క్రీడారంగంలో కూడా సాయి జిడిఆర్ రాణిస్తుందని చెప్పాలి.



గజ్వేల్ పట్టణంలో ఇంగ్లీష్ మీడియంలో సాయి జిడిఆర్ ఇంగ్లీష్ మీడియం పట్ల గజ్వేల్ తాలుకలో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా ఫలితాలపై మంచి నమ్మకం ఉంటుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు ప్రతి ఏటా శత శాతం సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. విద్యార్థులు సైతం పరీక్షల సమయంలో కఠినంగా ఉంటూ చదువుతున్నారు. స్లిప్స్ టెస్టుతో విద్యార్థి టాలెంట్ కోసం ప్రయత్నం చేస్తున్నాం. తల్లిదండ్రులు కూడా ఇంటివద్ద తగిన సమయం ఇచ్చి విద్యార్థుల పనితీరు గమనించాలని సూచిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలపై చర్యలేవిలి?

నవతెలంగాణ -గజ్వేల్



విద్యను వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థల పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు గజ్వేల్ శేఖర్ ఆరోపించారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు ఫీజులు వసూలు చేస్తున్నారు. పుస్తకాలకి ,దుస్తులకు, అప్లికేషన్ ఫీ , రిజిస్ట్రేషన్ ఫీ ఇలా అంటూ నర్సరీ, ఎల్ కె జి తరగతుల కే 50 వెలు పైగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. పుస్తకాలను తమ విద్యాసంస్థలలో బుక్ డిపోలుగా పెట్టి నడిపిస్తున్నారు అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. నర్సరీ చదివే విద్యార్థికి 1500 నుంచి 2000 రూపాయలు పుస్తకాలు ఫీజులు పదవ తరగతి విద్యార్థికి పుస్తకాల పేరుతో 15 నుంచి 20 వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేటు విద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కార్పోరేట్‌కు ధీటుగా..

నవతెలంగాణ: విద్యార్థులకు ఇవ్వాల్సిన యూనిఫామ్స్ పంపిణీ జరుగుతుందా..?

డీఈఓ: విద్యార్థులకు ఒకే రకమైన దుస్తుల్ని (యూనిఫామ్స్)ను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది. ప్రతి ఏటా ఒక విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందజేస్తాం. జిల్లాకు 1.17 లక్షల యూనిఫామ్స్ కావాల్సి ఉండగా జిల్లాకు మొదటి జతకు సంబంధించిన వస్త్రం వచ్చింది. ఇప్పటికే యూనిఫామ్స్ కుట్టించి విద్యార్థులకు పంపిణీ చేసేందుకు స్కూల్స్‌లో సిద్దంగా ఉన్నాయి. రెండో జత యూనిఫామ్స్‌కు కావాల్సిన వస్త్రం జిల్లాకు చేరింది. కుట్టించే పని మొదలైంది. కుట్టించిన వెంటనే రెండో జత యూనిఫామ్ కూడా అందజేయబడుతుంది.

నవతెలంగాణ: ప్రయివేట్ పాఠశాలల్లో యూనిఫామ్స్, పుస్తకాల్ని విక్రయించకూడదు. చాలా చోట్ల అమ్ముతున్నారు. విద్యా శాఖ ఏలాంటి చర్యలు తీసుకుంటుంది..?

డీఈఓ: ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాల్ని స్కూల్‌లోనే విక్రయించకూడదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో ఎక్కడ కూడా ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యాలు యూనిఫామ్స్, పుస్తకాల్ని విక్రయించడంలేదు. ఎక్కడైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. పిర్యాదులు వచ్చిన వెంటనే విచారించి తగిన చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ: అనుమతి లేని ప్రయివేట్ స్కూల్స్ నడుపుతున్నారు. రకరరాల పేర్లు పెడుతున్నారు. వీటిపై విద్యా శాఖ తీసుకున్న చర్యలేంటీ..?

డీఈఓ: జిల్లాలో అనుమతి పొందని ప్రయివేట్ స్కూల్స్ లేవు. జిల్లాలో 335 ప్రయివేట్ పాఠశాలలున్నాయి. సీబీఈఎస్ అనుమతి లేకుండా ఆ పేరిట స్కూల్ నడపకూడదు. జిల్లాలో ఒకటి రెండు చోట్ల నడుపుతున్నట్లు పిర్యాదులు వచ్చాయి. వాటిపై విచారణ చేసి నోటీసులిచ్చాం. సాధారణ స్కూల్ పేరు తప్ప కాన్సెప్ట్ ఇతర పేర్లు పెట్టుకోకూడదు. అలాంటివేవైనా ఉంటే చర్యలు తప్పవు.

నవతెలంగాణ: విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఏలాంటి కృషి జరుగుతుంది..?

డీఈఓ: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి జరుగుతుంది. విద్యా సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించి అమలు చేస్తున్నాం. ముఖ్యంగా పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడతో పాటు ఎక్కువ మంది 10/10 జీపీఎ సాధించేందుకు కృషి జరుగుతుంది. జిల్లాలో అన్ని రకాల ఉన్నత పాఠశాలలు 460 ఉండగా ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో 296 ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించబడింది. 197 ప్రభుత్వ పాఠశాలలకు గాను 123 స్కూల్స్‌లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 19 స్కూల్స్‌లో విద్యార్థులు 10 జీపీఎ సాధించారు. 10 మోడల్స్ స్కూల్స్ ఉండగా 8 స్కూల్స్‌లో వంద శాతం ఉత్తీర్ణత వచ్చి అన్నింటిలోనూ 10 జీపీఎ సాధించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూల్స్ కలిపి 97.86 శాతం ఉత్తీర్ణత సాధించబడింది.

పదవ తరగతి ఫలితాలలో పట్టణంలోనే టాప్ వికాస్ విద్యార్థులు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణ శివారులోని పొన్నాల వద్ద సువిశాలమైన వాతావరణంలో, విద్యార్థులకు పాఠాలను బోధిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్న విద్యాసంస్థ వికాస్ ఉన్నత పాఠశాల. మానవీయ విలువలను విద్యార్థులకు నేర్పిస్తూ, పుస్తకాలలో ఉన్న పాఠ్యాంశాలను బోధిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న విద్యా సంస్థ. నేటి ప్రపంచానికి అనుగుణంగా ప్రత్యేకమైన పాఠ్యాంశాలను తయారు చేయించి బోధిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులు నిర్వహిస్తూ, పది ఫలితాలలో 17 జిపిఏ పాయింట్ల సాధించి సిద్దిపేట పట్టణంలోనే మొదటి స్థానంలో నిలిచిన విద్యా సంస్థ. 100 శాతం ఉత్తీర్ణతతో, విద్యార్థులను చదువుతోపాటు క్రీడాలలో కూడా మెరికల్ గా తయారు చేస్తున్నారు. దూర ప్రాంత విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ వసతిని కూడా కల్పిస్తున్నారు. అంకితభావంతో పనిచేసే అధ్యాపకుల బృందం, లాభాపేక్ష ఆశించని యాజమాన్యం వికాస్ విద్యాసంస్థల మాత్రమే ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులను అందిస్తున్న సెలెస్టియల్



నవ తెలంగాణ -సిద్దిపేట

దేశ అభివృద్ధికి అవసర మగు ఉత్తమ విద్యార్థులను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ సెలెస్టియల్. పట్టణంలో అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్న సంస్థ. క్వాలిఫైడ్, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధింప చేస్తూ, వారి ఎదుగుదలకు వెన్నెముకగా నిలుస్తున్న విద్యాసంస్థ సెలెస్టియల్. ప్రతి సంవత్సరం 10 ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లు సాధిస్తున్న విద్య సంస్థ. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ముగ్గురు విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లను సాధించగా, 35 మంది విద్యార్థులు 9 జీపీఏ పాయింట్లకు పైగా సాధించారు. ఎన్నో సంవత్సరాలుగా ఒకే యాజమాన్యం కింద సేవలందిస్తూ, విద్యార్థుల అభివృద్ధి తమ లక్ష్యంగా పనిచేస్తున్న విద్యాసంస్థ. ఐఐటి, ఒలంపియాడ్, నీట్ ఫౌండేషన్ కోర్సులను కూడా అదనంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

సాంకేతికత ఆధారిత బోధన సహస్రలో



నవ తెలంగాణ-సిద్దిపేట

కార్యాచరణ, సాంకేతికత ఆధారిత బోధన, అభ్యాసం పట్టణంలోని సహస్ర పాఠశాలకే సొంతం. ఎన్ ఈపి ప్రారంభించబడిన పాఠశాల. మంచి అనుభవం, అర్హత కలిగిన ఉద్యోగులు, సిబ్బంది తో పని చేస్తున్న విద్యా సంస్థ. కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలను కల్పించిన విద్యా సంస్థ. ఇన్నోవేషన్ ఇన్ ఎడ్యుకేషన్" అవార్డు విజేత-2023. రాష్ట్ర సిలబస్ తో పాటు, సీబీఎస్ఈ సిలబస్ కూడా అదనంగా బోధిస్తున్న సంస్థ. పదవ తరగతి ఫలితాల్లో 10 జీపీఏ పాయింట్లను సాధించిన విద్యా సంస్థ. విద్యార్థులను ప్రోత్సహించాలని లక్ష్యంతో విద్యాసంస్థల యాజమాన్యం 10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహకారాన్ని కూడా అందించింది. ఎల్ కేజీ నుండి పదవ తరగతి వరకు ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధను తీసుకొని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న విద్యాసంస్థ.

నవోదయ, సైనిక్ ఫలితాలలో సత్తా చాటుతున్న క్రాంతి స్కూల్

నవ తెలంగాణ-సిద్దిపేట : ఐఐటి, సైనిక్, నవోదయ ఫలితాలలో సత్తా చాటుతున్న క్రాంతి స్కూల్ విద్యార్థులు. లిమిటెడ్ విద్యార్థులతో, శిక్షణ పొందిన అధ్యాపకులతో, నూతన పద్ధతుల ద్వారా విద్యను అందిస్తున్న విద్యాసంస్థ. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు, నేటి సమాజంలో ఉన్న పరిస్థితులను విద్యార్థులకు చెబుతూ, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ. స్పోర్ట్స్ పైన ప్రత్యేక శ్రద్ధను తీసుకొని విద్యార్థులకు క్రీడలలో కూడా ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. అంకిత భావంతో పనిచేస్తున్న యాజమాన్యం కలిగిన విద్యా సంస్థ.



విలువలతో కూడిన ప్రపంచ విద్యను అందిస్తున్న స్టీఫెన్స్ హైస్కూల్

నవ తెలంగాణ - సిద్దిపేట

విలువలతో కూడిన ప్రపంచ విద్యను అందిస్తున్న విద్యాసంస్థ స్టీఫెన్స్ హైస్కూల్. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విద్యాసంస్థ. ప్రాథమిక పాఠశాల నుంచే ఆంగ్లభాష కొరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. విశాలమైన తరగతి గదులతో, ఐఐటీ తరగతులను, వేద గణితం తరగతులను విద్యార్థులకు ప్రత్యేకంగా అందిస్తున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్‌ను ప్రత్యేకంగా నేర్పించడానికి మణిపూర్ నుంచి ఉపాధ్యాయులను నియమించిన విద్యాసంస్థ. వేద గణితంలో జిల్లాస్థాయి చాంపియన్షిప్‌ను అందుకొని, అబాకస్‌లో ప్రాథమిక స్థాయిలో రెండు బహుమతులు పొందారు. లాభాపేక్ష లేకుండా, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కొరకు పని చేస్తున్న యాజమాన్యం.



ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ గౌతమ్ మోడల్ స్కూల్స్ ప్రత్యేకత

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటూ, విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్న విద్యాసంస్థ గౌతమ్ మోడల్ స్కూల్స్. అధునాతన పాఠ్యాంశాలు, విలువ ఆధారిత బోధనతో నూతన టెక్నాలజీని ఉపయోగించి విద్యను బోధిస్తున్నారు. స్లో లార్నర్స్‌పై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నారు. ప్రతి తరగతి గదిలో కేవలం 35 మంది విద్యార్థులతోనే, ఇతర సెక్షన్లు లేకుండా, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సిలబస్ తో పాటు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ తరగతులను కూడా అదనంగా విద్యార్థులకు అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లను సాధిస్తూ, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న విద్యాసంస్థ. అంకితభావంతో పనిచేసే అధ్యాపకులు, విద్యార్థుల అభివృద్ధి తమ లక్ష్యంగా భావిస్తున్న యాజమాన్యం గల విద్యాసంస్థ.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో సర్కారు బడుల అభివృద్ధికి కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేయడం అభినందనీయం. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేసి వాటి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని క్లాస్ రూములు, బాత్రూంల రిపేర్ చేయించడం జరుగుతుంది, కానీ చాలా పాఠశాలల్లో ఆయా పనులు ఇంకా పూర్తి కాలేదు. విద్యా సంవత్సరం నిన్నటి(12-06-2024) నుంచి ప్రారంభమైంది. పనులు వేగవంతం చేసి మౌలిక సదుపాయాలన్నింటిని వెంటనే ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా అదనపు గదులు, కాంపౌండ్ వాల్స్, లైబ్రరీ, లాబరేటరీలు నిర్మించాలి. అదేవిధంగా గతంలో లాగా కంప్యూటర్ ల్యాబ్స్ ని ఏర్పాటు చేసి ఒక కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ను నియమించాలి. అన్ని పాఠశాలల్లో గతంలో తొలగించిన సర్వీసు పర్సన్ ను పునరుద్ధరించాలి. తద్వారా పాఠశాలలో కనీసం తాళాలు తీసి, వేసుకోవడం, బెల్లు కొట్టడం గదులు శుభ్రంగా ఉంచుకోవడానికి ఉపయోగపడుతుంది. అదేవిధంగా ప్రతి పాఠశాలకి బాత్రూంలు శుభ్రంగా ఉంచడానికి ఒక స్కావెంజర్ను నియమించాలి.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గతంలో వెలువరించిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్డు కొనసాగుతుంది ఈ నెలాఖరులోగా ఎలాంటి ఆటంకాలు వచ్చినా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు తప్పకుండా జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. ఈ పదోన్నతులలోనే గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి. చాలాకాలంగా పని ఒత్తిడికి గురైె హై స్కూల్లో పనిచేస్తున్న పండితులు, పీఈటీలకు పదోన్నతులు సజావుగా నిర్వహించాలి. ఈ ప్రాసెస్ ముగిసిన వెంటనే డీఎస్సీ పరీక్ష నిర్వహించి కొత్త నియామకాలు చేపట్టాలి. ఆలోగా ఉపాధ్యాయ ఖాళీలలో తాత్కాలిక ఉపాధ్యాయులను (విద్యా వాలంటీర్లు) నియమించాలి.

సర్కారు బడుల్లోకి విద్యార్థులను ఆకర్షించడానికి కొత్తగా నమోదు పెంచుకోవడం కోసం బడిబాట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు అభినందనీయం. కానీ విద్యార్థుల తల్లిదండ్రులకు నాణ్యమైన మంచి విద్య సర్కారు బడిలో అందుతుంది అన్న నమ్మకం కలిగించాలి, అలా జరగాలంటే ప్రజాప్రతినిధుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి. అదేవిధంగా ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు ఈ బడి బాటలో భాగంగా ఎక్కడన్నా ఒక చోట పాల్గొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం విద్యార్థులు అందర్నీ ప్రభుత్వ బడిలోనే చేర్పించండి అని ప్రచారం చేయాలి. అలా జరిగినప్పుడు తప్పకుండా సర్కారు బడులు బలపేతం అయ్యే ఆస్కారం ఉంటుంది.

సంగారెడ్డి జిల్లాలో మొత్తం 1764 పాఠశాలలు ఉండగా వాటిలో ప్రభుత్వ పాఠశాలలు 1343 ప్రైవేటు పాఠశాలలు 416 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 1,49,106 ఉండగా ప్రైవేటు పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 1,30,168 గా ఉంది. అదేవిధంగా ఉపాధ్యాయుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో 6413 ఉండగా ప్రైవేటు పాఠశాలల్లో 6,077 గా ఉంది,అంటే ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం పాఠశాలలు ఎక్కువగా ఉన్న కూడా విద్యార్థుల సంఖ్య బాగా తక్కువగా ఉంది ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడినంతగా లేరు, కారణం తల్లిదండ్రులకు ప్రైవేటు పాఠశాలలు, ఇంగ్లీష్ మీడియం మీద మోజు మరియు ఆ పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, తరగతికి ఒక గది ఉండడం, అదేవిధంగా పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులతో ముందస్తుగా సంప్రదించి పాఠశాలల్లో చేర్పించుకోవడం, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉదయం నుంచి సాయంత్రం వరకు జాగ్రత్తగా చూసుకోవడంతో తల్లిదండ్రులకు భరోసా కలిగిస్తున్నారు. ఈ పని ప్రభుత్వ పాఠశాలల్లో కొరవడింది. దీనికి కారణం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించకపోవడం, పాఠశాలల పర్యవేక్షణ అధికారులు ఐన మండల విద్యాధికారుల పోస్టులు పూర్తిగా ఖాళీగా ఉండడం, ఉపాధ్యాయుల కొరత, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడం,



అదనంగా ఉపాధ్యాయులకు బోధనేతర పనులు(ఎలక్షన్ డ్యూటీ, సర్వే డ్యూటీలు, కార్యాలయాల్లో గణాంక డ్యూటీలు మొదలగునవి అప్పజెప్పడం. ఈ సమస్యలను అధిగమించగలిగితే తల్లిదండ్రులకు సర్కారు బడి పట్ల భరోసా వస్తుంది. ఆ ప్రయత్నం ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యం అయిన రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలి. అలా జరిగిన నాడు తప్పకుండా సర్కారు బడులు బలోపేతం అవుతాయి.

- బి. సాయిలు టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి
సంగారెడ్డి జిల్లా.

తెలంగాణలో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి ఏమిటి?

514

రాష్ట్రంలో ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం, విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న ఘటనలు అపరిశుభ్రత, అవినీతిని వెలుగులోకి తెస్తున్నాయి. పేదల అణచివేయబడిన ఆకాంక్షలను అంధకారం నుండి ఉద్ధరించాల్సిన విద్యా దేవాలయాలు నిధుల లేమి, నిర్లక్ష్యం కారణంగా అంధకారంలో కూరుకుపోతున్నాయి.ముఖ్యంగా ప్రభుత్వ హాస్టళ్లలో, గురుకుల పాఠశాలలో విద్యార్థులు చనిపోవడం, అస్వస్థతకు గురవుతున్న ఘటనలు విద్యార్థులను, తల్లిదండ్రులను కలచివేస్తున్నాయి. ఈ పిల్లలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం, షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, గిరిజన సంక్షేమం మరియు మైనారిటీ సంక్షేమ పాఠశాలలు మరియు హాస్టళ్లలో నాణ్యమైన మరియు ఉచిత విద్య హామీ ఇవ్వబడినందున కొందరు దిగువ మధ్యతరగతి నేపథ్యాల నుండి కూడా వచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో, పీర్ గ్రూపులలో అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో పిల్లలు ఈ పాఠశాలల్లో చేరారు మరియు వారి విద్యకు మద్దతుగా వారి తల్లిదండ్రులపై తక్కువ భారం లేకుండా ఉజ్వల భవిష్యత్తు కోసం ఎదురు చూస్తున్నారు.

దురదృష్టకర మరణాలు

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల దురదృష్టవశాత్తు మరణాలు ఈ సంస్థల ప్రతిష్టను దెబ్బతీస్తు మరియు విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నాణ్యమైన విద్య మరియు అత్యుత్తమ సౌకర్యాలను అందించాలని ప్రభుత్వం ఉద్దేశించినప్పటికీ, ఈ పాఠశాలలకు ఏమి నష్టం? ఏ ప్రభుత్వ పాఠశాలలోనో, హాస్టల్లోనో సాధారణంగా కనిపించే సమస్యలతో వారు సతమతమవుతున్నారు. పారిశుద్ధ్య సౌకర్యాల కొరత, అపరిశుభ్రమైన ఆహారం సరైన సమయంలో వైద్యం అందించకపోవడం సీజనల్ వ్యాధులకు దారితీస్తున్నాయి. చిన్న చర్యలతో పూర్తిగా నివారించగలిగే పిల్లలు చనిపోవడం దురదృష్టకరం. సీజనల్ వ్యాధులు సహజమే కానీ మరణాలకు దారితీసే జ్వరాలను అరికట్టేందుకు మనం మెరుగైన చర్యలు తీసుకుని ఉండేవాళ్లం. ఈ రోజుల్లో ఫుడ్ పాయిజనింగ్ కారణంగా పిల్లలు బాధపడటం ఆమోదయోగ్యం కాదు, అందుబాటులో ఉన్న మంచి వైద్యం అందించబడుతుంది, "అని సాంఘిక సంక్షేమ శాఖలోని ఒక సీనియర్ అధికారి అంగీకరించారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత హాస్టళ్ల కూడా రెట్టింపు అయ్యే దయనీయమైన పరిస్థితులు ఈ పాఠశాలల్లో ఉన్నాయి. డార్మిటరీలు, వాష్రూమ్లు మరియు డైనింగ్ హాళ్లు ఒకే చోట ఇరుకైనవిగా ఉండటం వాటిని కూడా శుభ్రం చేసే పరిస్థితి లేదు. ఇలా చిన్న చిన్న వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో నిర్వహణ కష్టతరంగా మారింది. వాస్తవానికి, వీటిలో చాలా పాఠశాలలు మరియు హాస్టళ్ల హాస్టళ్ల అవసరాలకు సరిపోని ఇతర ప్రయోజనాల కోసం నిర్మించబడ్డాయి. వాటిని ప్రభుత్వం తాత్కాలికంగా అద్దెకు తీసుకున్నప్పటికీ, ఏళ్ల తరబడి నుండి అదే విధంగా కొనసాగుతూ వస్తున్నాయి.

ప్రభుత్వ ఉద్దేశం మెచ్చుకోదగినదే అయినప్పటికీ, అదే జోరుతో సకాలంలో నిధులు విడుదల చేయడం ద్వారా ఆసరా లేకపోవడం ఏమిటని నిర్వాహకులు,ఉపాధ్యాయులు కట్ చేయడానికి ఇష్టపడరు. పాఠశాలలు మరియు హాస్టళ్లకు బాధ్యత వహించే చాలా మంది ప్రధానోపాధ్యాయులు, సహాయక సిబ్బంది కొరత, నిధుల కొరత మరియు కొంతమంది తోటివారి బాధ్యతారాహిత్యాన్ని నిజమైన సమస్యలుగా పేర్కొన్నారు.

నాసిరకం పదార్థాలు వినియోగిస్తుండటంతో నాసిరకం ఆహారం అందజేస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. కానీ, నాణ్యతపై ఎటువంటి తనిఖీలు అరుదుగా జరుగుతాయి మరియు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకినప్పటికీ ధరలను సవరించకపోవడం వల్ల అది ఆహార నాణ్యతలో స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

వంట గదులు, భోజనశాలల్లో అపరిశుభ్రత సమస్యకు తావిస్తోంది. నీటి ట్యాంకులు చాలా అరుదుగా శుభ్రం చేస్తున్నారు. త్రాగునీరు తరచుగా ఇతర ప్రయోజనాల కోసం నీటితో కలుపుతారు. ఇది ఫుడ్ పాయిజనింగ్ కేసులు మరియు డయేరియాకు ప్రాణాంతక మిశ్రమం. డిటర్జెంట్తో పాత్రలను శుభ్రం చేయడంలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల వంటశాలల్లో ఇప్పటికే అధ్వాన్నమైన పారిశుధ్యం మరింత తీవ్రమవుతుంది.

అవినీతి భారం పడుతుంది

పై స్థాయి నుండి తక్కువ పర్యవేక్షణతో, ఉపాధ్యాయులు నిర్వాహకుల మధ్య గ్రూపువాదం,అంతర్గత తగాదాలు కూడా భారీ ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని కొందరు ఉపాధ్యాయులు అంటున్నారు. ఫుడ్ కాంట్రాక్టులు తీసుకోవడంలో కూడా స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కైన నేతలు విధ్వంసం ఆడుతున్నారు.

హాస్టళ్లను మెరుగు పర్చే చర్యలేవి

తెలంగాణలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణపై అధ్యయనం చేసిన సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ సుధావేణి నరేష్ రూపొందించిన అవకాశాలు సవాళ్ల ఈ సంక్షేమ హాస్టళ్లను మెరుగుపరచడానికి అనేక చర్యలను సూచించారు. కొత్త హాస్టల్ భవనాల నిర్మాణం, ముఖ్యంగా పోస్ట్-మెట్రిక్ విద్యార్థుల కోసం, ప్రాధాన్యత ప్రాతిపదికన ప్రారంభించాల్సిన అవసరం ఉంది, అయితే ఇప్పటికే ఉన్న భవనాల పునరుద్ధరణ మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై తక్షణ శ్రద్ధ అవసరం.హాస్టళ్ల రోజువారీ నిర్వహణ కోసం వార్షిక బడ్జెట్ను పెంచాలని కూడా అధ్యయనం సూచించింది. 2,144 ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో సుమారు 2.7 లక్షల మంది విద్యార్థులు, 1000 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరో 6.5 లక్షల మంది విద్యార్థులు ఉంటున్నారని. నాణ్యమైన చదువులు అందక విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన గురవుతున్నారు. అనేక సందర్భాల్లో అవస్థల గురై తల్లిదండ్రులు విద్యార్థులను దూరం చేసుకునే రోజులు వస్తున్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదు. సమస్య వచ్చినప్పుడు మాత్రమే స్పందిస్తున్నారు తప్ప రెగ్యులర్గా వీటిపై పర్యవేక్షణ ఉండటం లేదు. స్థానిక అధికారులు జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులు ఏ ఒక్కరు కూడా కనీసం ఇటువైపు రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి తప్పుడు సమాచారం పంపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో చదువుతున్నటువంటి వారు పేద మధ్యతరగతి నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు అత్యధికంగా ఉంటున్నారు. వీరి పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ, మాయ మాటలు చెబుతూ పుటగడుపుతున్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ హాస్టల్ యొక్క భవిష్యత్తును కాలరాసే విధంగా వారి నిర్ణయాలు ఉంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా రంగం మెరుగుపడాలంటే విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు వసతులు కల్పించకుండా



విద్యా వ్యవస్థ బాగుపడే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాములోనైనా సంక్షేమ హాస్టల్స్ వాటి భవిష్యత్తు మరింత మెరుగైన పద్ధతిలో తీర్చిదిద్దడం కోసం ప్రత్యేకమైన ప్రణాళికను తయారుచేసి, ప్రత్యేక అధికార యంత్రాంగం నియమించి నిరంతరం పర్యవేక్షణ ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు
తాటికొండ రవి

ప్రభుత్వాలు పునరాలోచించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

బాలలకు ఆరేళ్ల నిండిన తరవాతే ఒకటో తరగతిలో చేర్పించాలనే ప్రభుత్వ ఆదేశం శాస్త్రీయంగా లేదు, తల్లిదండ్రుల ఆకాంక్షలకనుగుణంగా లేదు. అయిదేళ్ల వయసులో చదువు సంధ్యలు నేర్చుకోవడానికి అడ్డుపడేదేమీ లేదు. ఆ వయసులో కూడా పిల్లలు తమ చుట్టూ ఉన్నదాన్ని నిశితంగా గమనించి విషయ పరిజ్ఞానం సంపాదించగలరు. కొన్ని సమయాల్లో వారి ఊహాచాతుర్యం పెద్దలను సైతం ఆశ్చర్యపరుస్తుంది. రెండు నుంచి అయిదేళ్ల వయసులో పిల్లలు నర్సరీ స్కూళ్లలో చేరుతున్నారు. తల్లిదండ్రులకు దూరంగా కొత్తవారి మధ్య మసలుతూ లోకజ్ఞానం సంపాదిస్తున్నారు. అక్షరాలు, బొమ్మలు, తోటివారి సాంగత్యం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వారికి ఎంతగానో తోడ్పడుతోంది. ఉమ్మడి కుటుంబాలు అదృశ్యమైన ఈ రోజుల్లో భార్యాభర్తలు పట్టణాలు, నగరాల్లో వృత్తిఉద్యోగాలు చేసుకుంటున్నారు. అందువల్ల ఇదివరకటిలా పిల్లల ఆలనాపాలనా చూసుకోవడానికి తల్లిదండ్రులు, తాతయ్య నాయనమ్మలు అందుబాటులో ఉండటం లేదు. లేటు వయసు వివాహాలవల్ల తాము పదవీ విరమణ పొందే లోపే పిల్లలను ఒక దారిలో పెట్టాలని తల్లిదండ్రులు తొందరపడుతున్నారు. వీరికి ప్రతి సంవత్సరమూ విలువైనదే. అందుకే ఒకటో తరగతి ప్రవేశానికి ఆరేళ్ల వయోపరిమితి విధించడం వారికి మింగుడుపడటం లేదు. వాస్తవానికి ఈ నిబంధన తల్లిదండ్రులకు వరంగా కాక శాపంగా మారిందని చెప్పక తప్పదు. కావున నూతన విద్యా విధానం 2020ను సవరించాలని డిమాండ్ చేస్తున్నాం.




తప్పెట్ల యాదగిరి,
టీఎస్ యూటీఎఫ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి.

అమెరికా స్థాయి విద్యను అభ్యసించడమే ఓవ్ స్కూల్ ప్రాధాన్యత

పాఠశాల ప్రిన్సిపల్ రమ్య సుధా రెడ్డి
నవతెలంగాణ-జహీరాబాద్



అమెరికాలో చిన్నారులకు బాల్యం నుండే ఆటలతో పాటు విద్యను అభ్యసించే విధంగా ఎన్నో చర్యలను చేపడుతున్నారు కనుక వాటిని అనుసంధానంగానే ఓవ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రమ్య సుధా రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో మొదటి సంవత్సరంలోనే తల్లిదండ్రుల నుంచి మంచి స్పందనా లభిస్తుందని అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఎక్కడ లేని విధంగా చిన్నారుల కోసం కేర్ టేకింగ్ సౌకర్యాలు అన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. ఒకసారి పాఠశాలలో చిన్నారులను వదిలిపెడితే వారి తల్లిదండ్రులు వచ్చేంతవరకు చిన్నారుల యోగక్షేమాలతో పాటు వారిని ఆడిస్తూ లాలిస్తూ అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుందని ఇది తమ పాఠశాల ప్రాధాన్యతని అన్నారు. త్వరలోనే దశలవారీగా మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు చిన్నారుల తల్లిదండ్రులు చూపుతున్న ఆదరణతో తాము ఇంకా ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.



సుస్థిర ఫలితాలతో అగ్రగామిగా నిలుస్తున్న ఏకైక విద్యాసంస్థ రవీంద్ర



నవ తెలంగాణ - సిద్దిపేట

స్థానిక రవీంద్ర హై స్కూల్ గత మూడు దశాబ్దాలుగా ఉత్తమ ఫలితాలతో పాటు, ఎంతోమంది విద్యార్థు లను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దు తున్న సంస్థ రవీంద్ర. ఎస్ఎస్‌సి ఫలితాలలో ప్రతి సంవత్సరం 10 జిపిఏలు సాధిస్తూ, ఎందరో విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో, మెడిసిన్ విభాగంలో, సివిల్స్ విభాగంలో విద్యార్థులను ఎంపికయ్యేలా చేస్తున్న సంస్థ రవీంద్ర. సిద్దిపేటలో కార్పొరేటు విద్య సంస్థలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నది. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటూ, పాఠశాలను పర్యవేక్షిస్తు న్నారు ప్రిన్సిపల్ ఈ హరి కిషన్.



శ్రీ సాయి కృష్ణ ఉన్నత పాఠశాలలో అసాధారణ ఫలితాలు


ప్రిన్సిపల్ రామారావు

నవతెలంగాణ-సంగారెడ్డి

సాధనే లక్ష్యంగా బోధనే ఊపిరిగా సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలను సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ శ్రీ సాయి కృష్ణ ఉన్నత పాఠశాల అని పాఠశాల ప్రిన్సిపల్ రామారావు తెలిపారు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన చేయడం జరుగుతుందన్నారు. అంకితభావం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు కలిగి ఉన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్, డిఎల్‌పి ప్రొజెక్టర్, 6 తరగతి నుంచి 10 తరగతి విద్యార్థులకు విద్య బోధన జరుగుతుంది. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుంది. ఒకటో తరగతి నుంచి కంప్యూటర్ విద్య అందించడం జరుగుతుంది. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు ప్రొఫైల్ డిజిటల్ ఎడ్యుకేషన్ విద్య అందిస్తున్నాం. పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించాము. పాఠశాలలో మంచి ఆరోగ్యకరమైన భోజనంతో పాటు హాస్టల్ వసతి ఉంది. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని శ్రీ సాయి కృష్ణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రామారావు తెలిపారు.













నవతెలంగాణ ఎడ్యుకేషన్ స్పెషల్










































భవిష్యత్తుకు పూలబాట 'సెయింట్ జోసెఫ్'



- బేగంపేటలో నెలకొల్పిన విద్యాలయం
- నిష్ణాతులైన సిబ్బంది రాష్ట్ర ప్రమాణాలతో విద్యాబోధన
- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ
- ఉత్తమ ఫలితాలు సాదిస్తున్న పాఠశాల విద్యార్థులు
- కుటుంబంలోని ముగ్గురి పిల్లల్లో ఒకరికి ఉచిత విద్య
- బీపీఎల్ కుటుంబాల పిల్లలకు ఫీజులో రాయితీ

పాఠశాలంటే విద్యను నేర్చుకునే విధంగా ఉండాలి.. విద్యార్థులను ఒత్తిడికి గురిచేసేల ఉండకూడదు.. విద్య వ్యాపారం కాదు.. ఒకరిని విజ్ఞానంతో తీర్చిదిద్ది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతమైన భవిష్యత్తును కల్పించడమే విద్యాలయ ప్రధాన ఉద్దేశం. ఈ రోజుల్లో ఎన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు,ప్రయివేట్ పాఠశాలలు ఈ పంతాను కొనసాగిస్తున్నాయి? ఎంత మంది నిరుపేద కుటుంబాల పిల్లలకు ప్రవేశాలు కల్పిస్తున్నాయి? సుదీర్ఘ ఆలోచన చేస్తే వెళ్లపైనే లెక్కించోచ్చు.మథర్ థెరిస్సా నిరుపేదలను అక్కున చెర్చుకుని తోచిన విధంగా సేవలందించింది.మథర్ థెరిస్సాను స్ఫూర్తిగా తీసుకుని నిరుపేద,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల పిల్లలకు సమయానుకూల వ్యవహరణ,క్రమశిక్షణతో పాటు ఇంగ్లీష్ భాషలో పరిజ్ఞానం అందించి ఉత్తమ భవిష్యత్తును అందించాలనే గొప్ప సంకల్పంతో నెలకొల్పిన విద్యాలయమే 'సెయింట్ జోసఫ్'విద్యాలయం.విద్యాలయంలో చదివి ఎందరో విద్యార్థులు నేడు ఉన్నతమైన స్థాయిలో జీవనం సాగిస్తున్నారు.మారమూల గ్రామంలో నెలకొల్పిన సెయింట్ జోసెఫ్ విద్యాలయంపై'నవతెలంగాణ' ప్రత్యేక కథనం..

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని బేగంపేట గ్రామంలో రాష్ట్ర విద్య శాఖ ప్రమాణాలతో ఇంగ్లీష్ మీడియంలో విద్యనందిస్తున్న పాఠశాల'సెయింట్ జోసెఫ్'.విద్యార్థులకు క్లిష్టమైన పాఠ్యంశాలను తెలికైన పద్దతిలో బోధించడం పాఠశాల ప్రధాన లక్ష్యం.పదవ తరగతి ఫలితాల్లో 9.7జీపీఏ సాధించిన పాఠశాల.

పాఠశాల ప్రారంభం..

1996లో ఎల్ కేజీ ఇంగ్లీష్ మీడియంతో సెయింట్ జోసెఫ్ పాఠశాలను ప్రారంభించారు.1997లో పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేసి 1998లో ఎడవ తరగతి వరకు విద్యనందించారు.2001లో మొట్టమొదట పదవ తరగతి విద్యార్థులు విద్య బోధన ప్రారంభమైంది.9.7 ఉత్తీర్ణతతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించారు.

పాఠశాల ప్రత్యేకత..

విద్యను సమగ్రంగా అందించడం సెయింట్ జోసెఫ్ పాఠశాల విధానం.ఎల్ కేజీ నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యనందిస్తూ విద్యార్థుల మేదో వికాసమే కాకుండా సృజనాత్మకంగా,శారీరకంగా పరిపక్వత సాధించేల బోధన.సువిశాలమైన పాఠశాల ప్రాంగణం, అహ్లాదకరమైన వాతావరణం,14 మంది నిష్ణాతులైన బోధన సిబ్బంది,ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ విద్యార్థులకు సమయానుకూల వ్యవహరణ,క్రమశిక్షణ,డిజిటల్ తరగతులు, కంప్యూటర్ విద్యపై మేళుకువలు,వసతి గృహం,బస్ సౌకర్యం పాఠశాల ప్రత్యేకత.బస్ ప్రయాణంలో డే స్కాలర్ విద్యార్థులతో పాఠశాల సిబ్బంది పర్యవేక్షణ.



సామాజిక అంశాలపై శిక్షణ..

సమాజంతో సంబందంలేని చదువు వ్యర్థమే. తరగతి గదిలో ఎంత నేర్చుకున్న సమాజంలో మంచి పౌరులుగా పే రు గడించేల పాఠశాల స్థాయిలోనే విలువలపై శిక్షణ.ప్రతి విద్యార్థి నడవడికపై ప్రత్యేక దృష్టి.తల్లిదండ్రులతో ప్రతి నెల సమావేశం నిర్వహించి విద్యార్థుల విద్య,మానసిక స్థితిపై సమీక్ష.



క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ..

విద్యార్థులకు చదువుతో పాటు శారీరక,మానసిక ఎదుగుదలకు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత.విద్యార్థులు గెలుపు ఓటములను తట్టుకునే మానసిక స్థైర్యం,పోరాట పటిమకు క్రీడలే కీలకం.ప్రతి రోజు ఖచ్చితంగా ఆటలు అడాలనే నిబంధన అమలు చేస్తున్నారు.

పబ్లిక్ పరీక్షలకు అడుతూ..పాడుతూ..

చదువుతో పాటు ఆటలు పాటలు,సృజనాత్మకతకు పదునుపెట్టేల బోధన ఉన్నప్పుడు విద్యార్థులు అన్నింటిలో రాణించే అవకాశాలుంటాయి.సమగ్ర విద్యనందిస్తూ పబ్లిక్ పరీక్షలకు అడుతూ..పాడుతూ విద్యార్థుల హజరయ్యేల దృష్టి సారించడం పాఠశాల విధానం.

ఎల్ కేజీ నుండి గ్రాడ్యుయేషన్ డే...

మండలంలోని ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలపై విద్యార్థులకు మక్కువ కలిగించేల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఎల్ కేజీ స్థాయి నుండి యోగ, కరాటే, క్లాసికల్ డాన్స్, అభాకస్, జిల్లా, మండల స్థాయి క్రీడల్లో పాల్గొనేల ప్రోత్సాహం, గ్రామీణ ప్రాంతాల్లో మొట్టమొదట సారిగా ఎల్ కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ.

ముగ్గురిలో ఒకరికి ఉచిత విద్య..

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల్లోని ముగ్గురు పిల్లలను పాఠశాలలో చేర్పిస్తే ఒకరికి ఉచిత విద్యనందిస్తోంది సెయింట్ జోసెఫ్ పాఠశాల. పలువురి విద్యార్థుల కుటుంబాల ఆర్థిక స్థితికనుగుణంగా పీజుల్లో రాయితీ అందిస్తోంది.

విలువలతో విద్యనందించడం ప్రధాన ధ్యేయం

-సిస్టర్.షాలిని, ప్రిన్సిపాల్

గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు చదువు దూరం కాకుండా విలువలతో కూడిన ఇంగ్లీష్ మీడియంలో విద్యనందించడం ప్రధాన ధ్యేయంగా పాఠశాలను నిర్వహిస్తున్నాం. పాఠశాల ప్రారంభించిన నుండి సుమారు 100 మందికి ఉచిత విద్యను అందించాం. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. నిరుపేద,మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు ఫీజుల్లో రాయితీ అందిస్తున్నాం. ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అందిస్తూ ప్రతిరోజూప్రతిజ్ఞలో విద్యార్థి తీసుకునే ఆహారంపై సమీక్ష నిర్వహించి తల్లిదండ్రులకు సూచనలు అందిస్తా.

కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ

- వసతులు నిల్ ఫీజులు ఫుల్
- ఇరుకు గదులు.. కనిపించని ఆట స్థలాలు..
- పేరుకు పెద్ద పెద్ద కార్పొరేట్ పేర్లు
- పట్టింపు లేని విధంగా వ్యవహారిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు
- నిబంధనలు ఏమాత్రం పట్టించుకోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు

చాలా వరకు పాఠశాలలు ఇరుకు గల్లీలోని భవంతుల్లో ఇరుకు గదుల్లో విద్యాబోధన చేస్తున్నారు. చిన్న పిల్లలను కిలోల బరువుండే పుస్తకాల బస్తాలతో రెండు, మూడు అంతస్తులు ఎక్కిస్తున్నారు. అన్ని స్కూళ్లకు ఆట స్థలాలు లేవు. చదువు.. చదువు అంటూ విద్యార్థులను ఆటలు మరిచిపోయేలా చేస్తున్నారు. స్పెషల్ క్లాస్, స్కూలు ముగిసిన తరువాత స్కూల్లోనే ట్యూషన్లు చెబుతున్నారు. ఎక్కడా విద్యార్థులు ఆటలాడిస్తున్న దాఖలాలు లేవు. చదువు చెప్పాలి. ఫీజులు వసూలు చేయాలి. ఇప్పుడు అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాంశాలల్లో ఇదే తంతు కొనసాగుతోంది. స్కూళ్ల పేరున తోక పేర్లు ఐపీల్,వలంపియాడ్ ,టాలెంట్. టెక్నోలు తొలగించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవడం లేదు. అనుమతి లేని పాఠశాలలు ఒకే పేరుతో అనేక బ్రాంచిలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీనికి కొందరు విద్యాశాఖాధికారుల అండదండలు ఉన్నాయని బహి రంగంగానే విమర్శిస్తున్నారు. విద్యా ర్థులకు బీఈడీ,డి ఈడి ట్రైనింగ్ పూర్తి చేసిన వారితో పాఠాలు చెప్పించాలి. కానీ వారికి వేతనాలు ఎక్కువగా ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో పదో తరగతి వరకు చదువుకున్న వారితోనే చదువులు చెప్పిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఫీజులుంకు అడ్డుకట్టవేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేర్లు ఆకర్షణీయం.. ఫీజులు ఆందోళనకరం

ఆకర్షణీయమైన స్కూల్స్ పేర్లు, సినిమా టైటిళ్ల మాదిరిగా ట్యాగ్ లైన్లతో పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో వేలాది సంఖ్యలో కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ పుట్టుకొచ్చాయి. ఇంటర్నషనల్, గ్లోబల్, ఓపెన్ మైండ్, బ్రిలి యంట్. టాలెంట్, టెక్నో పేర్లతో ఏర్పాట వుతున్న పాఠశాలలు కేవలం సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నాయి. ఏ మాత్రం మానవతా చూపకుండా. పేద, మధ్యతరగతి కుటుంబాలను దోచుకుతింటున్నారు. రాష్ట్రంలో సుమారు 11 వేల వరకు ప్రైవేట్, కార్పొ రేట్ స్కూల్స్ ఉన్నాయి. వీటి లో లక్షలాది మంది విద్యా ర్థులు విద్యానభ్యసిస్తున్నారు. ఆయా యాజమాన్యాలే తమ ఇష్టారీతిగా ఫీజులను పెంచుతూ ఖచ్చితంగా చెల్లించాల్సిందేనంటూ తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి మరీ ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు, ఫీజులు, డ్రెసులు, పుస్తకాలు, బూట్లతో కలిపి తడిసిమోపెడ వుతోంది. సాధారణ ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ ఫీజు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు. పేరున్న స్కూళ్లలో రూ.46 వేలు. ఇంటర్నే షనల్ స్కూళ్లలో రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తు న్నారు. వాస్తవానికి స్కూళ్లలో స్టాల్ ఏర్పాటు చేసి పుస్తకాలు, బూట్లు, డ్రెస్సులు అమ్మకూడదనే నిబంధన ఉన్నప్పటికీ యాజ మాన్యాలు పట్టించుకోవడం లేదు. అక్కడే స్టాల్ ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన ధరకు నిర్ణయించి అమ్మకాలు సాగిస్తున్నారు. పుస్తకాలు, బట్టలు, టై, బెల్టులకు రూ.25 వేలు తీసుకుంటు న్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఫీజులకు అదనంగా పాఠశాలలో సీబీఎస్ఈ, ఐఐటీ అంటూ అదనంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. కొన్ని ప్రైవేట్, కా ర్పొరేట్ పాఠశా లల్లో మొత్తం ఫీజు రూ.46 వేలు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు రూ.8500. బస్ ఫీజు రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. ఇది కేవలం 7వ తరగతి విద్యార్థులకు మాత్ర మే. ఇకపై తరగతుల ఫీజులు చెప్పనక్క రలేదు.



ఫీజుల దోపిడీకి అరికట్టాలి

కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ దోపిడీని అరికట్టాలి. విద్యాశాఖ అధికారుల అలసత్వం వల్ల యాజమాన్యాలు ఇష్టమొచ్చినట్లు ఫీజులు పెంచు కుంటూ పోతున్నారు. పెరిగే ఫీజులతో పేద విద్యార్థులకు చదు వులు అందని ద్రాక్షలా మారింది. సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తున్నారు.



-దాసరిప్రశాంత్,
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి



విద్యార్థుల సర్వతోముకాభివృద్ధి లక్ష్యం

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో 25 ఏండ్లుగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ, విద్యార్థుల సర్వతాముఖభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీవాణి పాఠశాల (భారత్‌నగర్). గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు విద్యతో పాటు, మానవ విలువలను, నీతిని నేర్పిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న విద్యాసంస్థ. ప్రతి సంవత్సరం వెలువడే పదవ తరగతి ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లు సాధిస్తూ, క్రీడలు, సైన్స్ ఫెయిర్, ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలలో శ్రీవాణి విద్యార్థులు పాల్గొంటూ తమ సత్తాను చాటుతున్నారు. ఎస్పిఎల్, ఎన్పిఎల్, సిపిఎం, యుపిఎల్ బ్యాచ్‌లను ఏర్పాటుచేసి విద్యార్థుల, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు ఐఐటి, నీట్, సీబీఎస్ సిలబస్‌ను కూడా అదనంగా బోధిస్తున్నారు. శిక్షణా పొందిన, అర్హత గల ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తున్నారు. విద్యార్థు లను ఉన్నత స్థానంలో నిలపడానికి కృషి చేసే ఉపాధ్యా యులను మాత్రమే నియమించుకొని తరగతులు నిర్వహిస్తున్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకమైన తరగతులను బోధిస్తూ, వారికి ప్రత్యేకమైన శిక్షణ ఇస్తూ, పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులను తయారు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం బస్సు సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. లాభాపక్ష లేని యాజమాన్యం, విద్యార్థుల అభివృద్ధి తమ అభివృద్ధిగా భావిస్తున్న శ్రీవాణి విద్యా సంస్థ.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- అమ్మ అదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి
- ఇప్పటికే 90 శాతం యూనిఫాంలు,పాఠ్యపుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణను మహిళ సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది. గత ప్రభుత్వం నాలుగేళ్లుగా నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యా కమిటీలకు ఏర్పాటు చేయలేదు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, అమ్మ అదర్శ పాఠశాల కమిటీల పేరుతో గ్రామైఖ్య సంఘాలకు అప్పగించింది.

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 04, ప్రాథమికోన్నత 06, ప్రాథమిక 11, కెజివిబి 01, మొత్తం 22 పాఠశాలలలో సుమారు 1880 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మండలంలోని 22 గాను 21 పాఠశాలలో పాఠశాలలో మరుగుదోడ్ల మరమత్తులు, విద్యుత్, మంచి నీటి నిర్వహణ తదితర పనుల కోసం రూ.66.5 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. అమ్మ అదర్శ పాఠశాలల కమిటీ అధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పాఠశాలలో మరుగుదోడ్ల మరమత్తులు, విద్యుత్, మంచి నీటి నిర్వహణ కోసం నిధులు ప్రధానంగా అదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో చేపట్టే పనుల కోసం ఉపాధి హామీ పథకం, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఇతర ప్రభుత్వ సంస్థలు ఇచ్చే నిదులను ఖర్చు చేయాలని నిర్ణయించారు. మార్చి 14న జీవో జారీ కావడంతోనే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ప్రక్రియను పూర్తి చేశారు. పాఠశాల నిర్వహణ, గ్రామస్థాయిలో అభివృద్ధి, పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాల బృందాల భాగస్వామ్యం, వసతుల కల్పన, పర్యవేక్షణ వంటి బాధ్యతలు కమిటీలకు అప్పగించింది. ఇప్పటికే యూనిఫాం, సంబంధించిన బాధ్యతలు కూడా స్వశక్తి సంఘాలకు అప్పజేప్పారు. మధ్యాహ్న భోజన నిర్వహణ కొనసాగిస్తున్నారు. అదర్శ కమిటీలు పాఠశాల నిర్వహణలో హాజరు శాతం పెరిగేలా సర్కారు పాఠశాలను బలోపేతం చేసే విధంగా కమిటీల భాగస్వామ్యం కల్పించారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, మరమ్మతులు, సోలార్ ప్యానళ్ల ఏర్పాటు, యూనిఫాంల తయారీ, మధ్యాహ్న భోజనం అమలు వంటివి వారు పర్యవేక్షిస్తారు.ప్రధానంగా అదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో చేపట్టే పనుల కోసం ఉపాధి హామీ పథకం, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఇతర ప్రభుత్వ సంస్థలు ఇచ్చే నిదులను ఖర్చు చేయాలని నిర్ణయించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మకమైన విద్య

ఉదయ భాస్కర్ రెడ్డి, మర్కుక్ మండల విద్యాధికారి



కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మకమైన విద్య అందిస్తున్నామన్నారు. 2024-25 విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభం రోజునే 22 పాఠశాలలకుగాను 90 శాతం, 2.209 యూనిఫాంలను అందజేశామని తెలిపారు. 22గాను 21 పాఠశాలలో మరుగుదోడ్ల మరమత్తులు, విద్యుత్, మంచి నీటి నిర్వహణ తదితర పనుల కోసం రూ.66.5లక్షలు నిధులు మంజూరయ్యాయని, పనులు తుది దశకు చేరాయన్నారు.

విద్యా ఫలితాలకు పెట్టింది పేరు గీతాంజలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పాత తాలూకలో తాలుక తో పాటు జిల్లాలో ఉత్తీర్ణత సాధించడంలో గీతాంజలి ప్రథమ స్థానంలో నిలుస్తుంది. గీతాంజలి విద్యాసంస్థలలో చేరెందుకు విద్యార్థులు పోటీపడతారు. యజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి ఫలితాలను తీసుకురావడానికి కృషి చేస్తుంది. అనుభవజ్ఞులను అధ్యాపకులను నియమించుకొని ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో సంచలనమైన ఫలితాలు వస్తున్నాయి. గీతాంజలి విద్యాసంస్థలు రోజు రోజుకు గజ్వేల్ ప్రాంతంలో బలపడుతున్నాయి. అదేవిధంగా డిగ్రీ కళాశాలలో కూడా ఫలితాలు వస్తున్నాయి. గీతాంజలి విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు సాధించి ముందు సాగుతున్నారు. గత సంవత్సరం గీతాంజలి ఒలంపిడియా ఇంగ్లీష్ మీడియం సైతం యజమాన్యం ప్రారంభించడంతో గజ్వేల్ పాతతాలుగా పరిధిలోని వివిధ గ్రామాల నుంచి నర్సరీ విద్యార్థులు పాఠశాలలో చేరుతున్నారు. పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రుల కోరిక మేరకు అనేక గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పిస్తూ ముందు సాగుతున్నారు. అదేవిధంగా ఫీజుల విషయంలో డిమాండ్ లేకుండా పేద విద్యార్థులకు ఉచిత విద్యను గీతాంజలి విద్యా సంస్థ గత కొన్ని దశాబ్దాలుగా అందిస్తూ పేరు తెచ్చుకుంది. అనేక మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంలో గీతాంజలి విద్యాసంస్థల ముందు ఉందని చెప్పాలి. ఇప్పటికే గీతాంజలి విద్యాసంస్థను పలువురు తల్లిదండ్రులు జ్ఞాపకం చేసుకుంటారు.

ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జూనియర్ కళాశాల, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అధ్యాపకులను, ఉపాధ్యాయులను చేర్చుకుంటున్నారు. మంచి విద్యాబోధన చేసే విద్యార్థులను తీర్చిదిద్దే వారిని ఎంపిక చేస్తున్నారు. ఈ విషయంలో ప్రిన్సిపాల్ వంటేరు మధుసూదన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెడతారు. అదేవిధంగా పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను ఏర్పాటు చేయడంలో ముందుంటారు. గీతాంజలి విద్యాసంస్థలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా యజమాన్యం ముందు చూపుతో ఏర్పాటు చేస్తుంది.

తల్లిదండ్రుల కృషితో గీతాంజలి విద్యాసంస్థలు ముందుకు.

ప్రిన్సిపాల్ వంటేరు మధుసూదన్ రెడ్డి.

గజ్వేల్ పాత తాలూకా పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులకు కృషితో గీతాంజలి విద్యాసంస్థలు ముందుకు వెళుతున్నాయి. విద్యార్థులకు అనుగుణంగా విద్యాబోధన అందిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నాం. మెరుగైన విద్యను అందించేందుకు మెరిట్ అధ్యాపకులను ,ఉపాధ్యాయులను ఎంపిక చేసుకుంటాం. అదేవిధంగా ప్రతి విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించినందుకు విద్యా సంవత్సరం ప్రారంభ దశ నుంచే దృష్టి పెట్టి అధ్యాపకులకు సూచనలు సలహాలు ఇస్తాం. అంతేకాకుండా విద్యార్థులకు బోధిస్తున్న అధ్యాపకుల పనితీరును మెరుగుపరిచే విధంగా కృషి చేస్తాం..

విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్న మహాతి విద్యా కేతన్

ప్రతి ఏటా నూటికి నూరు శాతం విద్యా ఫలితాలు

నవతెలంగాణ-గజ్వేల్



విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ మెరుగైన విద్యా ఫలితాలను సాధిస్తున్న మహాతి విద్యా కేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ముందుకు సాగుతుంది. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతి ఏటా నూటికి నూరు శాతం ఉత్తీర్ణతకు పాఠశాల యజమాన్యం కృషి చేయడంతో గజ్వేల్ తాలూకా పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులు మహాతి విద్యా కేతన్ ఇంగ్లీష్ మీడియం వైపు మొగ్గుచూపుతున్నారు. 1996లో గజ్వేల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మహతి విద్యా కేతన్ ఇంగ్లీష్ మీడియం మొదటి నుంచి ఇంగ్లీష్ టు ఇంగ్లీష్ టాకింగ్‌తో విద్యార్థులను మెరుగుపరుస్తుంది. పట్టుదల, క్రమశిక్షణ శిక్షణతో విద్యార్థులకు విద్యాభ్యాసం అందిస్తున్నారు. అనేక పేద విద్యార్థులకు ఫీజుల విషయంలో తగిన సాయం చేస్తూ పాఠశాల పేరు ప్రతిష్టలు నిలబెట్టుకుంటుంది. పాఠశాల చైర్మన్ షబానా ముంతాజ్, ప్రిన్సిపాల్ గోపి మాస్టర్ ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల ఫలితాలను సాధిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులతో శభాష్ అనిపించుకుంటుంది. పాఠశాల విశాలమైన స్థలం ఉండడంతో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. క్రీడారంగంలో పాఠశాలలో విద్యార్థులు రాణిస్తుంది. జిల్లా రాష్ట్రస్థాయిలో క్రీడారంగంలో విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రతి విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలపై పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ రోజురోజుకు విద్యార్థుల పనితీరును పరిశీలిస్తున్నారు. గడిచిన. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 100% మార్కులు సాధించి పూర్తిస్థాయిలో ఉత్తీర్ణులు చేసేందుకు చైర్మన్ షబానా ముంతాజ్, ప్రిన్సిపాల్ గోపి మాస్టర్‌తో పాటు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తున్నాం: ప్రిన్సిపాల్ గోపి శర్మ

పాఠశాలలో విద్యతోపాటు విద్యార్థులను క్రీడల్లో రాణిస్తున్నాం. ప్రతి ఏటా 10వ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు యజమాన్యం కృషి చేస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఎంతో సహకరిస్తున్నారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరై విద్యాభ్యాసం అందిస్తున్నారు. పాఠశాలలో స్మార్ట్ ఫోన్లు విద్యార్థులను దూరంగా ఉంచుతున్నాం. ఈసారి కూడా 100% విద్యార్థులను ఉత్తీర్ణత చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రమతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

ప్రిన్సిపల్ చంద్రశేఖర్

నవతెలంగాణ-జహీరాబాద్



తక్కువ ఫీజులతో శ్రమతో కూడిన విద్యను నేర్పించేందుకు భవన్ పాఠశాల కృషి చేస్తుందని ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో జహీరాబాద్ ప్రాంతంలో నూతనంగా ప్రారంభించిన తమ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులు కేజీ నుంచి 8వ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. తమ పాఠశాలలో నర్సరీ విద్యార్థులకు కర్ణ కులం మాదిరిగా అక్షరాలతో పాటు విద్యను అభ్యసించేందుకు అన్ని రకాల పనిముట్లతో విద్యార్థులు ఆడుతూ పాడుతూ చదువుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ విద్యాసంస్థల్లో తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు ఈ రోజు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. వారందరినీ ఆదర్శంగా తీసుకొని నూతన పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు .అందుచేతనే తాము ఎలాంటి ప్రచారం నిర్వహించకపోయినప్పటికీ ఎంతోమంది విద్యార్థులు విద్యార్థులు తమ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవడం తమ కృషికి ఫలితంగా భావిస్తున్నానన్నారు. ఈ విధమైన పాఠశాల జిల్లాలోనే ఏకైక పాఠశాలగా ఉందన్నారు. సీబీఎస్ఈ విద్యను నేర్పించేందుకు ఇప్పటికే ప్రభుత్వాల నుంచి వివిధ రకాల అనుమతులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అహ్లాదకరమైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠశాల ఆవరణలోనే ఆటస్థలం ఉండడంతో విద్యార్థులకు శారీరక మానసిక దృఢత్వానికి పెంపొందించే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటివరకు తమకు సహకరిస్తూ వస్తున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన వరవడితో ప్రారంభిస్తున్న ఈ పాఠశాలకు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

నాడు నేడు బ్రిలియంట్‌కు ఎవరు లేరు సాటి

పాఠశాల డైరెక్టర్ ప్రసారి చంద్రశేఖర్

నవతెలంగాణ-జహీరాబాద్

పదవ తరగతి పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఏ పాఠశాల విద్యార్థి విద్యార్థులు కూడా ధీటుగా రాలేరని బ్రిలియంట్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ప్రసారి చంద్రశేఖర్ అన్నారు. బ్రిలియంట్ పాఠశాల అనేది జహీరాబాద్ నియోజకవర్గంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న పాఠశాల ఈ పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి నందు పరీక్ష రాసినటువంటి విద్యార్థులు 100% పాస్తోపాటు ఈ సంవత్సరం 10.10 జిపిఎస్ సాధించిన విద్యార్థుల కృషి వెనకాల వారి తల్లిదండ్రులు అధ్యాపకులు అందరి కృషి ఎంతగానో ఉందని అన్నారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది ఆ గుర్తింపు ఆధారంగానే ఆ విద్యార్థి ఏ రంగంలో నిపుణుడుగా మారబోతున్నాడు అనేది గ్రహించి ఆ విద్యార్థికి అదే రంగంలో ప్రోత్సహించడంతో వారు ఉన్నతమైన శిఖరాలను ఆస్వాదించగలుగుతున్నారన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నందు పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు పలు మార్పులను చేపట్టినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టితో పాటు ఆ విద్యార్థికి ప్రోత్సహించేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించినటువంటి విద్యార్థులు విద్యార్థులు మరో అధ్యాపకుని వద్దకు ట్యూషన్ వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. బ్రిలియంట్ పాఠశాలలో యూకేజీ నందు అడ్మిషన్ తీసుకుంటే పదవ తరగతి ఉత్తీర్ణత వరకు ప్రతి విద్యార్థికి ప్రత్యేక శ్రద్ధతోపాటు ఆ విద్యార్థికి సంబంధించిన ప్రత్యేక ప్రొఫైలు తయారు చేసి ఆ విద్యార్థికి ఆయన ఆశయా లకనుగుణంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. తమ పాఠశాల ఈ స్థాయికి చేరడంలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విజయంలో ఎల్లవేళల పాలుపంచుకుంటున్న అధ్యాపకుల కృషి పాఠశాల సిబ్బంది కృషి ఎంతగానో ఉందన్నారు. వారందరికీ అభినందనలు తెలియజేశారు.

నవోదయ, సైనిక్ ఫలితాలలో సత్తా చాటుతున్న క్రాంతి స్కూల్

నవ తెలంగాణ-సిద్దిపేట



ఐఐటి, సైనిక్, నవోదయ ఫలితాలలో సత్తా చాటుతున్న క్రాంతి స్కూల్ విద్యార్థులు. లిమిటెడ్ విద్యార్థులతో, శిక్షణ పొందిన అధ్యాపకులతో, నూతన పద్ధతుల ద్వారా విద్యను అందిస్తున్న విద్యాసంస్థ. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు, నేటి సమాజంలో ఉన్న పరిస్థితులను విద్యార్థులకు చెబుతూ, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ. స్పోర్ట్స్ పైన ప్రత్యేక శ్రద్ధను తీసుకొని విద్యార్థులకు క్రీడలలో కూడా ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. అంకిత భావంతో పనిచేస్తున్న యాజమాన్యం కలిగిన విద్యా సంస్థ.

ఫలితాల్లో దూసుకుపోతున్న ఎస్ఆర్ఎం

- ప్రతీయేటా.. ర్యాంకుల పంట
- ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న యాజమాన్యం
- పేద విద్యార్థులకు చేయూత
- ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-జోగిపేట

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగిపేటలోని ఎస్ఆర్ఎం కళాశాల దూసుకుపోతోంది. ప్రతీయేటా చక్కటి ర్యాంకుల పంటను తన ఖాతాలో వేసుకుంటుంది. 1996లో జోగిపేటలో సాయిరాం మాస్టర్స్ (ఎస్ఆర్ఎం) ప్రయివేటు జూనియర్ కళాశాలను స్థాపించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రతీయేడు వెలువడుతున్న ఫలితాలలో ఎస్ఆర్ఎం తన స్థానాన్ని పదిలం చేసుకుంటూ ముందుకు సాగుతుంది.

2024 ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ఎం ప్రభంజనం

ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో తమ సత్తా చాటారు. ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం బైపిసిలో ఎ.అఖిల 964/1000, బైపీసీలో వి. సునంద 957/1000, ఎంపీసీలో పి.మానస 952/1000, సీఈసీలో ఎం.సౌమ్య 947/1000, మార్కులు సాధించి టాపర్లుగా తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో సీఈసీలో వై.చందు 481/500, ఎంపీసీలో బి.శ్రావణి 459/470, బైపీసీలో హరి చందన 420/440 మార్కులు సాధించారు. ప్రతీయేడు లాగే ఈ సంవత్సరం కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిమ కనబడచడం పట్ల ఎస్ఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్ బి.నర్సింహారెడ్డి, కళాశాల కరెస్పాండెంట్ సిహెచ్. చంద్రశేఖర్‌లు తెలిపారు.

కళాశాలలోని కోర్సులు..

ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ తెలుగు, ఇంగ్లీష్ మీడియం ఉన్నాయి.ఇంటర్‌తో పాటు ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, డైట్‌సెట్‌లకు ప్రత్యేక శిక్షణనిస్తున్నారు.


రాష్ట్రస్థాయిలో ఎస్ఆర్ఎం ప్రతిభ



ఇప్పటివరకు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఎస్ఆర్ఎం ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు చాటిచెప్పారు. ప్రతీ సంవత్సరం కళాశాలకు మంచి ర్యాంకులు వస్తున్నాయి. వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఎస్ఆర్ఎంలో చదివిన ఎందరో విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో మంచి ఉద్యోగంలో స్థిరపడ్డారు.

- బి. నరసింహారెడ్డి, ప్రిన్సిపల్

విద్యార్థుల కోసం అన్ని వసతులు



విద్యార్థులకు విద్యాబోధనతో పాటు వారికి కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నాం. విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన అందిస్తున్నాం. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా విద్యార్థుల స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించి వారిని చైతన్య పరుస్తున్నాం.

- సిహెచ్ చంద్రశేఖర్, కరస్పాండెంట్

విద్యా బోధనలో కళాశాల ప్రత్యేకతలు..

అనుభవం, అర్హత గల అధ్యాపకులే యాజమాన్యంగా ఏర్పడి విద్యాసంస్థను నడుపుతున్నారు. ఆహ్లాదకర, ప్రశాంత వాతావరణ గల కళాశాల సొంత భవనం ఉన్నది. చదువుతోపాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహణ. స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ. శారీరక మానసిక వికాసానికి క్రీడలు, క్విజ్, వ్యాసరచన వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదు.

ప్రశాంత్ ఒకేషనల్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

- కళాశాల విద్యార్థులకు 100శాతం జాబ్ గ్యారంటీ
- విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- కరెస్పాండెంట్ ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ-జోగిపేట

జోగుపేటలోని ప్రశాంత్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరుస్తున్నారు. పట్టణంలో 2002లో ఒకేషనల్ కళాశాలను విద్యాసంవత్సరంలో ఒకేషనల్ కళాశాల విద్యా ర్థులు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరె స్పాండెంట్ ఆర్.ప్రభాకర్ గౌడ్ తెలిపారు. కళాశాలలో చదివి న విద్యార్థులకు 100శాతం జాబ్ గ్యారంటీగా వస్తుంది. ఇం టర్‌తో సమానంగా వోకేషనల్ కళాశాల నిర్వహింపబడుతుంది.

కళాశాల కోర్సులు..

మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ రెండేండ్లు కోర్సు కలదు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫిమేల్ రెండేండ్లు కోర్సు కలదు. ఫిజియోథెరపీ రెండు సంవత్సరాల కోర్స్. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రెండు సంవత్సరాల కోర్సు.

ఇంటర్మీడియట్‌లో ఫలితాల్లో హవా..

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జోగిపేటలోని ప్రశాంత్ ఒకేష నల్ కళాశాల ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ-1లో సిద్రాత్ ముంతహ 468/500, ఎన్. శిరీష 450/500, ఎంఎల్‌టీ-1లో పి.హారిక 468/500 మార్కులు, వై.ప్రభాకర్ 453/500, పీటీ-1లో ఈ.నిచయ్ 448/500, సిహెచ్.మధుకర్ 376/500 మార్కులు సాధి ంచారు.ఎంఆర్‌హెచ్‌డబ్ల్యూ-2 గ్రూపులో కళాశాల చెందిన బి.నికిత 934/1000, బి.నవనీత 918/1000, ఎంఎల్‌టీ-2 గ్రూపులో భానుప్రియ943/1000, సిహెచ్. సాయిసుధా 928/1000 మార్కులు సాధించినట్లు కళాశాల కరెస్పాండెంట్ ప్రభాకర్ గౌడ్, ప్రిన్సిపల్ డి.యాదులు తెలిపారు.

తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు



వోకేషనల్ కళాశాలలో చేరిన విద్యా ర్థులకు తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి. ఎంఎన్సీ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేయవచ్చు. విద్యార్థులకు ఇది చక్కటి అవకాశం. కళాశాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నాం.

-ఆర్.ప్రభాకర్ గౌడ్, కరస్పాండెంట్

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో సాయి కృష్ణవేణి ప్రభంజనం

- విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు

నవతెలంగాణ-జోగిపేట

పదవ తరగతి ఫలితాల్లో సాయి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతీయేడు ప్రభంజనం సృష్టిస్తున్నారు. పాఠశాల చెందిన విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లు సాధించి ర్యాంకులు మోత మోగిస్తున్నారు. పాఠశాల యాజమాన్యం కూడా విద్యార్థులకు ప్రత్యేక విద్యా బోధన చేసి వారిలో దాగివున్న పరిజ్ఞానాన్ని వెలికితీస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉపా ధ్యాయుల చేత విద్యాబోధన చేయిస్తున్నారు. ప్రతి సంవ త్సరం అన్ని పాఠశాలల కంటే సాయి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు అత్య ధిక మార్కులు సాధించి ముందు వరుసలో ఉంటున్నారు.

ఆరుగురు విద్యార్థులకు 10 జీపీఏ పాయింట్లు..

జోగిపేట పట్టణంలోని సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదో తరగతి ఫలితాల్లో ఏకంగా ఆరుగురు విద్యార్థులు 10 జిపిఏ పాయింట్లు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఎన్.నాగరాజు తెలిపారు. పాఠశాలకు చెందిన అంజలి, నక్షత్ర, ప్రేరణ, సాయి తేజశ్రీ, శాలిని, సృజన్ లు అత్యుత్తమ

ఉన్నత స్థాయిలో పాఠశాల విద్యార్థులు



పాఠశాలలో ఇప్పటివరకు చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారు. నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్, బీడీఎస్ సీట్లు సాధించారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక దృష్టి తీసుకుంటున్నాం. దూర ప్రాంతాల వారి కోసం బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయిస్తున్నాం.

-ఎన్. నాగరాజు, కరస్పాండెంట్

ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు

- అమ్మ ఆదర్శ పథకం అమలు
- గజ్వేల్ మండల విద్యాధికారి సునీత



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధతో మంచి ఫలితాలను సాధిస్తూ ముందుకు వస్తున్నామని గజ్వేల్ మండల విద్యాధికారి సునీత తెలిపారు. నవతెలంగాణ తో మాట్లాడుతూ ప్రస్తుతం విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో 96% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. మొత్తం విద్యార్థులు 1007 మంది విద్యార్థులకు 962 మంది విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె చెప్పారు. మండలంలో మొత్తం 58 పాఠశాలలు ఉన్నాయని ఇందులో 14 హైస్కూల్, 8 ప్రాథమిక ఉన్నత పాఠశాలు, 37 ప్రాథమిక పాఠశాలలు ఉన్నట్లు ఆమె చెప్పారు. మండలంలో 316 మంది ఉపాధ్యాయులు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా మల్లన్న సాగర్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే కొంత ఉపాధ్యాయుల కొరుతా ఉందని ఆ విషయంలో ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకుపోతున్నట్లు ఆమె చెప్పారు. మల్లన్న సాగర్‌లో హైస్కూల్లో కొంతవరకు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ మిగతా రెండు చోట్ల ఉపాధ్యాయులు అవసరం మేరకు లేరన్నారు. ఉపాధ్యాయులను సమకూర్చి విద్యా బోధన గత సంవత్సరం కొనసాగించామని ఆమె గుర్తు చేశారు. అమ్మ ఆదర్శ పథకం కింద గుర్తించిన పనులను చేపడుతున్నామన్నారు. పనులకు 25% నిధులు కూడా మంజూరైనట్లు ఆమె చెప్పారు. ఏ పాఠశాలలో ఏ పనులు గుర్తించామో వారికి తగిన నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు ఇతర పనులను ప్రభుత్వం సూచించే విధంగా ముందుకు వెళ్తామన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకుల సాధన స్రవంతి కే సాధ్యం

కళాశాల ప్రిన్సిపాల్ ఏ కృష్ణమాచారి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ చరిత్రలోనే రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన మొట్టమొదటి కళాశాల స్రవంతి జూనియర్ కళాశాల అని కళాశాల ప్రిన్సిపాల్ ఏ కృష్ణమాచారి అన్నారు. నాటి నుంచి నేటి వరకు ఎంపీసీ బైపీసీ ఎంఈసిల నందు ర్యాంకులు సాధిస్తూ జహీరాబాద్ నియోజకవర్గంలోని విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే విధంగా తమ అధ్యాపకులు సిబ్బంది అందరూ కలిసి చేస్తున్న కృషి ఫలితంగానే నేడు స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రాణించగలుగుతున్నారన్నారు. నూతన భవనంలో విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సేవలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను బోధించడంతో విద్యార్థుల్లో నూతన వరవడ మొదలైందన్నారు. బాలికలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్న తమ కళాశాల రాబోవు రోజుల్లో విద్యార్థుల సంక్షేమంతో పాటు వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు మరిన్ని నూతన ఒరవడులను ప్రారంభించబోతుందన్నారు. నేటికీ కళాశాల యజమాన్యానికి సహకరిస్తూ వస్తున్న విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతోనే తమ కళాశాల ఈ స్థాయికి ఎదిగిందన్నారు. మునుముందు కూడా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. వారు చేస్తున్న కృషి తమ కళాశాలకు మరింత గౌరవాన్ని పెంచుతుందన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి
- ఇప్పటికే 90 శాతం యూనిఫాంలు,పాఠ్యపుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణను మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది. గత ప్రభుత్వం నాలుగేళ్లుగా నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యా కమిటీలకు ఏర్పాటు చేయలేదు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, అమ్మ అదర్శ పాఠశాల కమిటీల పేరుతో గ్రామైక్య సంఘాలకు అప్పగించింది.

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 04, ప్రాథమికోన్నత 06, ప్రాథమిక 11, కెజివిబి 01, మొత్తం 22 పాఠశాలలలో సుమారు 1880 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.



మండలంలోని 22 గాను 21 పాఠశాలలో పాఠశాలలో మరుగుదొడ్ల మరమత్తులు, విద్యుత్, మంచి నీటి నిర్వాహణ తదితర పనుల కోసం రూ.66.5 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. అమ్మ అదర్శ పాఠశాల కమిటీ అధ్వర్యంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పాఠశాలలో మరుగుదొడ్ల మరమత్తులు, విద్యుత్, మంచి నీటి నిర్వహణ కోసం నిధులు ప్రధానంగా అదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో చేపట్టే పనుల కోసం ఉపాధి హామీ పథకం, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఇతర ప్రభుత్వ సంస్థలు ఇచ్చే నిదులను ఖర్చు చేయాలని నిర్ణయించారు. మార్చి 14న జీవో జారీ కావడంతోనే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ప్రక్రియను పూర్తి చేశారు. పాఠశాల నిర్వహణ, గ్రామస్థాయిలో అభివృద్ధి, పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాల బృందాల భాగస్వామ్యం, వసతుల కల్పన, పర్యవేక్షణ వంటి బాధ్యతలు కమిటీలకు అప్పగించింది. ఇప్పటికే యూనిఫాం, సంబంధించిన బాధ్యతలు కూడా స్వశక్తి సంఘాలకు అప్పజేప్పారు. మధ్యాహ్న భోజన నిర్వహణ కొనసాగిస్తున్నారు. అదర్శ కమిటీలు పాఠశాల నిర్వహణలో హాజరు శాతం పెరిగేలా సర్కారు పాఠశాలను బలోపేతం చేసే విధంగా కమిటీల భాగస్వామ్యం కల్పించారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, మరమ్మతులు, సోలార్ ప్యానళ్ల ఏర్పాటు, యూనిఫాంల తయారీ, మధ్యాహ్న భోజనం అమలు వంటివి వారు పర్యవేక్షిస్తారు.ప్రధానంగా అదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో చేపట్టే పనుల కోసం ఉపాధి హామీ పథకం, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఇతర ప్రభుత్వ సంస్థలు ఇచ్చే నిదులను ఖర్చు చేయాలని నిర్ణయించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మకమైన విద్య



ఉదయ భాస్కర్ రెడ్డి, మండల విద్యాధికారి

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మకమైన విద్య అందిస్తున్నామన్నారు. 2024-25 విద్యా సంవత్సరం పాఠశాలల పునః ప్రారంభం రోజునే 22 పాఠశాలలకుగాను 90 శాతం, 2.209 యూనిఫాంలను అందజేశామని తెలిపారు. 22గాను 21 పాఠశాలలో మరుగుదొడ్ల మరమత్తులు, విద్యుత్, మంచి నీటి నిర్వాహణ తదితర పనుల కోసం రూ.66.5లక్షలు నిధులు మంజూరయ్యాయని, పనులు తుది దశకు చేరాయన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనలో సర్ సివి రామన్ హైస్కూల్



డిజిటల్ తరగతుల బోధన
ప్రతి ఏటా పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు
నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని విద్య సంస్థల్లో సర్ సివి రామన్ ఉన్నత పాఠశాల ప్రతి పరీక్షల్లోనూ ఉత్తమ ఫలితాలను సాధిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాలుగా నడుస్తున్న ఈ పాఠశాల ప్రతి ఏటా జరుగుతున్న ఎస్ఎస్సి పరీక్షలతో పాటు ఇతర కాంపిటీటివ్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఈ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విజయవంతంగా నడుస్తోంది. హుస్నాబాద్ పట్టణంలో పలు ఉన్నత పాఠశాలలు ఉన్నప్పటికీ వాటిల్లో సివి రామన్ పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మొదటినుంచి ఒకే యాజమాన్యంతో నడుస్తున్న ఈ పాఠశాలకు ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. విద్యను వ్యాపారంగా మారుస్తూ డబ్బులు దండుకుంటున్న ఈ రోజుల్లో పాఠశాల యజమాన్యం సేవాభావంతో పనిచేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయం చేస్తున్నారు. గడిచిన విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు వడిచెర్ల హర్షవర్ధన్, రెడ్డి అమూల్య 10 జిపిఏ రాగా మరో ఇద్దరు విద్యార్థులకు 9.8 జిపిఏ వచ్చింది. మిగతా విద్యార్థుల్లో 9 జిపిఏ కంటే ఎక్కువ వచ్చిన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. 100% ఉత్తీర్ణతతో మంచి ఫలితాలను ఈ పాఠశాల సాధించింది. గత ఏడాది శాతం 100% ఉత్తీర్ణత తో పాటు 10/10 సాధించింది. పాఠశాల స్థాయిలో క్విజ్ పోటీలు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఆధునిక పరిజ్ఞానాన్ని అందిస్తూ డిజిటల్ తరగతుల ద్వారా విద్యాబోధన చేస్తున్నారు. సేవాబావదృక్పథం , తల్లిదండ్రులు పెద్దలపట్ల గౌరవభావం కలిగే విధంగా ఉన్నతమైన నైతిక విలువలతో కూడిన సంస్కారవంతమైన విద్యను అందిస్తుంది. సర్ సివి రామన్ హై స్కూల్ విద్యార్థులు చదువు, క్రీడలు సంస్కార భావనలో నైతిక విలువగల తీర్చి సిద్ధపడి అందరితో మన్ననలు అందుకుంటున్నరు . ప్రాథమిక ఉన్నత తరగతులలో ఐటిఐ విద్యను అందిస్తూ విద్యార్థుల సృజనాత్మకతను గుర్తింపజేస్తూ కృషి చేస్తుంది. ఒలంపియాడ్ పోటి పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలు సాధించింది. రాష్ట్ర జిల్లా స్థాయిలో విజేతలుగా విద్యార్థులను తీర్చిదిద్దారు. విజ్ఞాన విహారయాత్రలు క్షేత్ర పర్యటనలకు తీసుకెళ్లి విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. .పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ కాయిత నారాయణరెడ్డి మాట్లాడుతూ సేవా భావంతోనే పాఠశాలను నడిపిస్తున్నామని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సిబ్బందిని నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తల్లిదండ్రులకుపై ఎలాంటి ఆర్థిక భారం మోపకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల యజమాన్యానికి సహకరిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

ర్యాంకులు సాధిస్తున్న ప్రగతి విద్యాసంస్థలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ర్యాంకులు సాధిస్తున్న ప్రగతి విద్యాసంస్థల వైపు విద్యార్థులను ఆకట్టుకుంటుంది. పదో తరగతి విద్యార్థులను స్మార్ట్ ఫోన్‌లకు దూరం పెట్టడంతో విద్యాభ్యాసంపై విద్యార్థులు ఎక్కువ దృష్టి పెట్టారు. ప్రగతి విద్యాసంస్థల్లో 2001లో ప్రగతి జూనియర్ ఒకేషనల్ కళాశాలలో ఏర్పాటు చేశారు. మంజీరా కాన్ఫరెన్స్ స్కూల్ 2003లో ఏర్పాటు చేయగా ప్రగతి స్కూల్ 2007లో ఏర్పాటు చేశారు. ప్రగతి విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధిస్తున్నారు. పాఠశాల యజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులను మెరుగుపరుస్తుంది. మంజీరా కాన్ఫరెన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు ఏటా మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు గుర్తింపు పొందారు. ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులపై పాఠశాల యజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో మంచి ఫలితాలు వచ్చాయి. విద్యాసంస్థల చైర్మన్ అంబదాస్ వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయుతో పర్యవేక్షించారు. మంజీరా కాన్ఫరెన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ప్రగతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎప్పటికప్పుడు సూచన సలహాలు సక్సెస్ అవుతున్నారు. మంజీరా కాన్ఫరెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి వరకు ఉన్నది. ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడుతూ ఇంటి వద్ద ఫోన్లు విద్యార్థులకు ఇవ్వొద్దని పరీక్షల సమయంలో తల్లిదండ్రులు కూడా జాగ్రత్త తీసుకోవాలన్నారు.



విద్యార్థులపై ప్రత్యేక దృష్టి : ప్రిన్సిపాల్ అంబదాస్

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో మంచి ఫలితాలు వచ్చాయి. ప్రతి సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత వస్తుంది. ఈసారి కూడా రెండు పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారు ప్రత్యేక తరగతులు నిర్వాహిస్తున్నాం. ప్రతి విద్యార్థి పై దృష్టి పెట్టి విద్యాభ్యాసం ఏ స్థాయిలో ఉందని పరిశీలిస్తున్నాం. మెరుగుపరిచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

అత్యుత్తమ బోధనలతో 'దిశ' పాఠశాల

నవతెలంగాణ-దుబ్బాక

బుడిబుడి నడకల చిన్నారులను అక్షర మాలతో స్వాగతం పలికి వారికి అత్యుత్తమ బోధనలతో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ తమకు సాటి ఎవరు లేరని నిరూపించుకుంటుంది. దిశ పాఠశాల పిల్లలకు చదువుల్లో సరికొత్త మెలకువలను నేర్పుతూ దేశభక్తి తెలుగు భాష పట్ల గౌరవం తెలంగాణ సాంప్రదాయాల పండుగలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తున్నారు. సిద్ధిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని దిశ స్కూల్‌లో అత్యుత్తమ బోధన చేస్తున్నారు. 2019 -20 విద్యా సంవత్సరంలో నెలకొల్పిన దిశ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యాబోధన అందిస్తున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.కమలాకర్, కరస్పాండెంట్ గన్నె శ్రావణ్ మాట్లాడుతూ... తమ పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ మెమోరియల్, యాక్టివిటీ బేస్డ్ లర్నింగ్ వంటి బోధనను కిండర్ గార్టేన్ విధానంలో మాంటిసోరి విద్యా విధానాన్ని పలు రకాలైన పద్ధతుల్లో పిల్లలకు బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా ఈ పాఠశాలలో సైన్స్ డే,మ్యాథ్స్ డే,ఫార్మర్స్ డే ,తెలుగు పండగలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మెరీడియన్ కళాశాల బాటలు

మెరీడియన్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తో ముఖాముఖి



నవ తెలంగాణ - సిద్దిపేట

ఐఐటి, నీట్, ఎప్‌సెట్, సీయూఈటీ శిక్షణకు సిద్దిపేట నుంచి హైదరాబాదుకు వందలాది సంఖ్యలో విద్యార్థులు ప్రతి సంవత్సరం వెళుతుంటారు. అలాంటి శిక్షణను సిద్దిపేట పట్టణంలో విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో మెరీడియన్ విద్యాసంస్థల యాజమాన్యం కృషి చేసింది. అందుకు మెరీడియన్ కళాశాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. మెరీడియన్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తో ముఖాముఖి.

ప్రశ్న - సీబీఎస్ఈ ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎవరు అడ్మిషన్ తీసుకోవచ్చు ?

డైరెక్టర్ - స్టేట్ బోర్డు, సీబీఎస్ఈ, ఐసి ఎస్ ఇ బోర్డులలో పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థి దీనికి అర్హులు.

ప్రశ్న - ఫ్యాకల్టీ ఎలా ఉంది?

డైరెక్టర్ - సీబీఎస్ఈ సిలబస్ తో ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు హైదరాబాదులో వివిధ కార్పొరేట్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులచే బోధన చేయిస్తున్నాం.

ప్రశ్న - మెరీడియన్ కళాశాలలో ప్రత్యేకతలు ఏమిటి ?

డైరెక్టర్ - జిల్లాలోనే సువిశాలమైన ఆటస్థలం, విశాలమైన ఏసీ తరగతి గదులు కలిగి ఉండి, ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. డిజిటల్ బోర్డ్స్, ప్రొజెక్టర్ ద్వారా విద్య బోధన చేస్తున్నాం. పిల్లల శారీరక, మానసిక ఉల్లాసం కొరకు ప్రతిరోజు ఆటలు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న - ఫీజుల వివరాలు ఎలా ఉన్నాయి ?

డైరెక్టర్ - హైదరాబాద్ కార్పొరేట్ కళాశాలలతో పోల్చుకుంటే మా మెరీడియన్ లో చాలా తక్కువ ఫీజులు ఉన్నాయి. తక్కువ ఫీజుతో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందుబాటులో ఉంటుంది.

ప్రశ్న - ఐఐటి, నీట్, ఎప్‌సెట్ బ్యాచులకు బోధన్ ఎలా ఉంటుంది ?

డైరెక్టర్ - సీబీఎస్ ని బేస్ చేసుకుని చైనా ఫ్యాకల్టీచే రూ పొందించిన మెటీరియల్ ను విద్యార్థులకు అందిస్తున్నాం. ఈడు - నెక్స్ చే బోధన, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు 15 రాష్ట్రాలలో 150 కి పైగా పాఠశాలలో, 250 కి పైగా జూనియర్ కళాశాలలో వీటి ద్వారానే బోధిస్తున్నారు. 22 నెలల లాంగ్ టర్మ్ కోచింగ్ ద్వారా ఐఐటి, నీట్, ఎప్ సెట్, ఎంసెట్ కొరకు శిక్షణ ఇస్తున్నాం.

ప్రశ్న - మీరు కళాశాలలో జేఈఈ, నీట్ కు టెస్టులు ఎలా నిర్వహిస్తారు ?

డైరెక్టర్ - ఒక వారము జేఈఈ మెయిన్స్/ అడ్వాన్సుడ్ మరియు నీట్, ఒక వారం నీట్, మెయిన్స్/ అడ్వాన్సుడ్ టెస్టులను నిర్వహిస్తాం.

ప్రశ్న - కరికులం ఎలా ఉంటుంది ?

డైరెక్టర్ - 8, 9, 10, 11 తరగతిలో వారికి నెక్స్ జెన్ వారి రూపొందించిన కోషన్ పేపర్స్ ను జేఈఈ మెయిన్స్/ అడ్వాన్స్, నీట్ పరీక్షలకు ఉపయోగిస్తున్నాం. పరీక్ష అనంతరం నేషనల్ వైడ్ ర్యాంకింగ్ కూడా ఇస్తున్నాం, అలా విద్యార్థులను సంసిద్ధులను చేస్తున్నాం.

ప్రశ్న - సీబీఎస్ఈ సిలబస్ కష్టతరమైనది అంటారు అవునా?

డైరెక్టర్ - స్టేట్ సిలబస్ తో పోలిస్తే సీబీఎస్ఈ సిలబస్ సులభంగా ఉంటుంది. కష్టతరమనే అపోహ కొంతమందిలో ఉంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం 60.1 ఉండగా, తెలంగాణలో సీబీఎస్ఈ ఉత్తీర్ణత శాతం 99.1 శాతం ఉంది.

పిట్టలు ఖాళీ చేసిన చెట్లు

పచ్చని పల్లెతల్లి ఒడిలో..
వెచ్చని ఉషోదయపు వెలుగువాకిట
దిగులు దుప్పటి, దులిపిన బడిచెట్టు
రంగు రంగుల పసిపిట్టల
పలకరింపులతో పులకరించి పోతుంది
అప్పటి వరకున్న ఒంటరి భయాన్ని వీడి
నవవసంతాన్ని సంతరించుకుంటుంది
మౌనంగా ఉన్న మాస్టారి మస్తిష్క కొలనులో
సందేహాల రాయివిసిరి
కల్లోల కెరటాల అలజడిని సృష్టించి
విజ్ఞాన మధువుని సేవించ సేదదీరుతాయి..
కానీ ఇప్పుడు..
బడి తెరచే నాటికే బాల్యమంతా ఎగిరిపోయి
పిట్టలు ఖాళీ చేసిన చెట్టయ్యింది
మనిషి స్వార్థపు తెలుగు సోకి
నిలువెల్లా వాడిపోయింది.
పెద్దల రేపటికలల సాకారానికి
సహజత్వాన్ని కోల్పోయిన బాల్యం
బోన్సాయి మొక్కలా పెంచబడుతుంది.
స్వేచ్ఛగా విహరించాల్సిన బాల్యం
అద్దాల బస్సుల్లో జారవేసి
అగ్గిపెట్టెల పంజరాల్లో బంధించి
అంగడి చదువుల సారం
బుర్రలో నూరిపోయబడుతుంది
అకాంక్షల సాధన కోసం ఆశగా
ఎదురుచూస్తుంది.
తనదికాని పరభాషాలోకంలో..
ఎక్కడున్నాడో తెలియదు
ఎదుటి వాడిని పోల్చుకోలేడు
ఏంతినాలో తెలియదు
తినేది ఎక్కడ్నుండి వస్తుందో తెలియదు
ఆటల్లేవు..పాటల్లేవు..
సందేహాలకు సమాధానాలు లేవు
ఎంతసేపూ ఊపిరి సలపని లెక్కల తక్తాలతో,
పోటీపడి
సొమ్మసిల్లి పడిపోతాడు...
బాల్యం బంధించబడిన చోట
భావాలెలా పురివిప్పుకుంటాయి
బడిచెట్టు బాల్యం
ఎగిరిపోయి మోడువారినా



13
నవతెలంగాణ
మెదక్
శనివారం 15 జూన్ 2024 www.navatelangana.com

క్రీడలు మానసిక ప్రశాతంతక దోహదపడుతాయి

నవతెలంగాణ-మర్కుక్

కీడలు మానసిక ప్రశాతంతకు , శరీర దృఢత్వాన్ని ఎంతో దోహద పడతాయని గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేన్ రాజు పాండరీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లిలో ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలం మర్కుక్, జగదేవపూర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ , ఎర్రవల్లి సీనియర్ క్రీడాకారులు శేఖర్, కరుణాకర్, స్వామి, శ్రీను, శ్రీకాంత్, అనిల్, నవీన్, రాజు, కుంట కరుణాకర్, గౌతమ్, హరీష్,తదితరులున్నారు...



ఆటో బోల్తా ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- కొండపాక



ఆటో బోల్తా పడి ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది . ఆగన్వాడీ టీచర్లు మీటింగ్ ముగించుకొని కుకునూర్ పల్లి వెళ్తుండగా గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ఆటో అదుపుతప్పి రోడ్డు కిందకు పడిపోయింది. ఈ ఘటనలో జగదీశ్వరి 35, కుడి చేయి , శ్రీదేవి 36,ఎడమ చేయి , మంజుల 34,స్వల్ప గాయాలు, యాదయ్య 40 (డ్రైవర్) స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న కొండపాక "108"సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ మల్లేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి తీవ్రంగా గాయపడిన వారిని "108" లోకి తరలించి వారికి ప్రాథమిక చికిత్స అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎవరికీ పట్టని...
నక్కవాగు బ్రిడ్జ్



నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే నక్కవాగు వంతెన, ప్రమాదకరమైన టర్నింగ్ గురించి ఎవరికీ పట్టట్లేదు. కంపెనీలు విస్తరించిన ప్రాంతం కావడంతో నిత్యం భారీ వాహనాలు రాకపోకల్ని సాగిస్తున్నాయి. ఆర్టీసీ, స్కూల్ బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాల రద్దీ ఉండే రహదారిపై పాత కాలం నాటి ఇరుకైన బ్రిడ్జి వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దశాబ్దాల నాటి పాత వంతెన స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నా ఏ ఎమ్మెల్యే, మంత్రి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇటు సంగారెడ్డి అటు నర్సాపూర్ నియోజకవర్గాల మధ్యన వంతెన ఉండడంతో పొత్తులో పడి అశ్రద్ద చేస్తున్నారు.

- ఇరుకైన వంతెన...టర్నింగ్
- పెరిగిన వాహనాల రద్దీ...తరచూ ప్రమాదాలు
- పలువురు మృత్యువాత, అంగవైకల్యం
- రెండు నియోజకవర్గాల మధ్యన వంతెన
- ఏ ఎమ్మెల్యేకూ పట్టని జనం గోడు
- పల్టీకొట్టిన భారీ కంటెనర్...ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి నుంచి నర్సాపూర్ పోయే రోడ్డు పెరిగిన రద్దీకి అనుగుణంగా విస్తరణకు నోచుకోలేదు. ఇస్మాయిల్‌ఖాన్‌పేట నుంచి దౌల్తాబాద్ పోయే మార్గమధ్యలో ఆరుట్ల చౌరస్తాకు ముందు నక్కవాగుపై యాభైయేళ్ల క్రితం నిర్మించిన పాతకాలపు వంతెన ఉంది. రోడ్డు విస్తరించినప్పటికీ వాగుపై ఉన్న వంతెన విస్తరించలేదు. వంతెన దాటగానే ప్రమాదకరమైన టర్నింగ్ ఉంటది. ఆ ప్రాంతంలో ప్రయాణించే సమయంలో ఏ మాత్రం అప్రమత్తంగా లేకపోయినా దారుణమైన ప్రమాదానికి గురికాకతప్పదు. జహీరాబాద్, సంగారెడ్డి, కంది, సదాశివపేట, కొండాపూర్, పుల్కల్‌తో పాటు పటాన్‌చెరు ప్రాంతంలో వందలాది పరిశ్రమలు విస్తరించాయి. అటు చేగుంట, శంకరంపేట, మెదక్, తూప్రాన్, మనోహారబాద్, గజ్వేల్ ప్రాంతంలోనూ పరిశ్రమలు విస్తరించాయి. వీటికి సరుకు రవాణా నిమిత్తం వందలాది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. సంగారెడ్డి-నర్సాపూర్ రోడ్డు నుంచి గజ్వేల్, సిద్దిపేట, కరీంనగర్ వైపు వెళ్లడంతో పాటు నర్సాపూర్ వయా మెదక్, రామాయంపేట, నిజాబాబాద్, కామారెడ్డి వైపు వెళ్లే వాహనాలు ఈ రోడ్డు నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. ఆర్టీసీ, ప్రయివేట్ బస్సులు సైతం నడుస్తాయి. కార్లు, ఇతర వాహనాలు వందల సంఖ్యలో నిత్యం ప్రయాణిస్తుంటాయి. ఇక ద్విచక్ర వాహనాలకు లెక్కేలేదు.

నక్కవాగు వంతెన పట్ల పాలకుల అశ్రద్ధ

నక్కవాగు వంతెన రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు సెంటర్‌లో ఉంది. బ్రిడ్జి ఇటు వైపు ఇస్మాయిల్‌ఖాన్‌పేట సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. బ్రిడ్జి అటు వైపున ఆరుట్ల చౌరస్తా వద్దన ఉన్న దర్గా నుంచి నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోకి వస్తది. రెండు అసెంబ్లీ నియోజకవర్గాల మధ్యన ఉన్న నక్కవాగు వంతెన పట్ల ఏ ఎమ్మెల్యే శ్రద్ధ చూపట్లేదు. నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెల్చిన వారిలో జగన్నాథరావు డిప్యూటీ సీఎంగా మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత సునీతాలక్ష్మారెడ్డి సైతం రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆమెనే నర్సాపూర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. చిలుముల మదన్‌రెడ్డి కూడా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మాజీ సీఎం కేసీఆర్‌కు క్లాస్‌మెంట్‌గా సన్నిహితంగా మెలిగారు. వీరెవ్వరూ నక్కవాగుపై కొత్త వంతెన నిర్మించేందుకు చొరవ చూపలేదు. మంత్రి హరీశ్‌రావు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేశారు. సీఎంగా కేసీఆర్ సైతం పదేళ్ల పనిచేసినా నక్కవాగు వంతెన విస్తరణకు నిధులివ్వలేదు. సంగారెడ్డి ఎమ్మెల్యేగా తూర్పు జగ్గారెడ్డి, చింత ప్రభాకర్ పనిచేసినా వంతెన నిర్మాణం గురించి శ్రద్ధ చూపలేదు. సంగారెడ్డి జిల్లా నుంచి గీతారెడ్డి మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం దామోదర రాజనర్సింహా కూడా మంత్రిగా ఉన్నారు. అటు ఇటుగా ఉన్న ఎమ్మెల్యేలు ఉమ్మడి జిల్లా నుంచి మంత్రులుగా పనిచేసి వాళ్ల సైతం నక్కవాగు వంతెన గురించి పట్టించుకోలేదని స్థానికులు పేర్కొంటున్నారు.



నూతన బ్రిడ్జ్ నిర్మించాలనే డిమాండ్

నక్కవాగుపై ఎప్పుడో నిర్మించిన ఇరుకైన వంతెన వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డుపై పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బ్రిడ్జిని నిర్మించాలి. ఆరుట్ల చౌరస్తా నుంచి ఇస్మాయిల్‌ఖాన్ పేట సమీపం వరకు బ్రిడీ, రోడ్డును నిర్మించాలి. రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ చేయాల్సి వస్తది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కొత్త వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కొత్త బ్రిడ్జి నిర్మించి రోడ్డును విస్తరిస్తే నక్కవాగు నుంచి ఆరుట్ల చౌరస్తా వరకు ఉన్న ప్రమాదకరమైన టర్నింగ్ కూడా లేకుండా పోతది. తద్వారా ప్రమాదాల్ని నివారించబడతాయి. రూ.50 కోట్ల వరకు నిధులు కేటాయించి కొత్త వంతెన, రోడ్డు విస్తరణ చేపట్టాలి.

తరచూ ప్రమాదాలు

వంతెన ఇరుగ్గా ఉండడం, టర్నింగ్‌లో వాహనం అదుపు తప్పి ఎదుటి వాహనాలను ఢీ కొనడం వల్ల జరిగే ప్రమాదాల్లో ఇప్పటికే పలువురు మరణించారు. రెండు రోజుల క్రితం కూడా వంతెన వద్ద భారీ కంటెనర్ వాహనం బైక్‌కు ఢీ కట్టింది. దీంతో పల్వనూర్‌కు చెందిన యువకుడు మృత్యువాత పడ్డాడు. కంటెనర్ పల్టీ కొట్టడంతో రెండు రోజుల పాటు ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. శుక్రవారం కంటెనర్‌ను తొలగించేందుకు భారీ క్రేన్‌తో పనిచేయాల్సి రావడంతో పూటంతా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వందల సంఖ్యలో ప్రమాదాలు జరిగినందున అనేక మంది ప్రమాదంలో గాయాలపాలయ్యారు.

బ్రిడ్జ్ నిర్మించాలి

: మల్లేశం, జయరాజ్, సీపీఎం జిల్లా కార్యదర్శులు

నక్కవాగుపై కొత్త బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు విస్తరణ చేపట్టేందుకు అవసరమైన నిధుల్ని ప్రభుత్వం మంజూరు చేయాలని సీపీఎం సంగారెడ్డి, మెదక్ జిల్లా కార్యదర్శులు జయరాజ్, మల్లేశం కోరారు. వాహనాల రద్దీకి తగ్గట్లుగా వంతెన నిర్మించాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలన్నారు.

వెంకట్రాంరెడ్డి భూములపై
సీఎం రేవంత్ రెడ్డి ఎంక్వయిరీ చేయించే నీతి, నిజాయితీ ఉందా

- దళితులు, రైతుల, అసైన్డ్ భూములను 30 రోజుల్లో తిరిగి ఇవ్వకుంటే జెండాలు పాతుతాం
- తోటపల్లి రైతులకు హరీష్ రావు న్యాయం చేయాలి
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- పట్టణంలో భారీగా విజయోత్సవ ర్యాలీ



నవ తెలంగాణ-సిద్దిపేట

గజ్వేల్ నియోజకవర్గంలో ముఖ్యంగా క్షీరసాగర్‌లో దళితులు, రైతులు, అసైన్డ భూములను తీసుకున్న వెంకట్రామిరెడ్డి, ఆయన సంస్థలు, బినామీ సంస్థల పైన సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి ఎంక్వయిరీ చేయించే నీతి, నిజాయితీ ఉందా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలిచిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. అనంతరం తాడూరి బాల గౌడ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణిని అడ్డుపెట్టుకుని, తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు కాలిపోయాయని ములుగులోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో గెస్ట్ హౌస్ ఏర్పాటు చేసుకొని రెండు సంవత్సరాలు రాక్షస పాలన చేసి, భూములను కాజేశారని ఆరోపించారు. 30 రోజులలో తిరిగి ఎవరి భూములు వారికి ఇవ్వకుంటే బీజేపీ నాయకులతో కలిసి జెండాలు పాతుతామని హెచ్చరించారు. సుల్తానాబాద్‌లో ఆరు సంవత్సరాల బాలికపై హత్యాచారం చేసి, హత్య చేస్తే పోలీసులు, షీ టీమ్స్ ఏం చేస్తున్నాయని, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో తప్పుచేసిన వారు కనబడినప్పటికీ కాంట్రాక్టర్‌పై, అప్పటి నీళ్ల మంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ ఫామ్ హౌస్ పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అడిగారు. తోటపల్లి రిజర్వాయర్ కోసం ఐదువేల ఎకరాలను రైతుల నుంచి తీసుకున్నారని, కానీ రిజర్వాయర్ కాకపోవడంతో సంవత్సరం నుంచి అక్కడి రైతులు తమ భూములు తమకు ఇవ్వాలని పోరాటం చేస్తున్నారని హరీష్ రావు ఎందుకు ఇప్పించడం లేదని ప్రశ్నించారు. మెదక్‌లో బిజెపి ఎంపీగా గెలిచి లోక్‌సభలో బీఆర్ఎస్ లేకుండా చేశామని, సీఎం రేవంత్ రెడ్డి 14 ఎంపీ స్థానాలు గెలుస్తామని చెప్పాడని, తాను గెలిచిన మల్కాజిగిరిలో, మహబూబ్ నగర్‌లో బీజేపీ అభ్యర్థులు గెలిచారని, ఇలా పాత సీఎంను... కొత్త సీఎంను రాజకీయంగా బొంద పెట్టామన్నారు. మల్లన్న సాగర్‌లో సర్వం కోల్పోయిన రైతు మల్లారెడ్డి తన చితిని తానే పేర్చుకొని చనిపోయాడని, తన గెలుపును అతనికి అంకితం ఇస్తున్నానన్నాడు. దేశ చరిత్రలో మూడోసారి ఒకే పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి, మూడోసారి మోడీ ప్రధానమంత్రి అయ్యారన్నారు. డబ్బులు పెట్టి గెలిచి ఉంటే డబ్బులు ఉన్నవారే ప్రధానమంత్రి అయ్యేవారు కదా అని అన్నారు. సిద్దిపేట జిల్లా పరిషత్‌పైన బిజెపి జెండా ఎగరవేద్దామన్నారు. తన గెలుపు కోసం మీరు ఎంతగా కృషి చేశారో, ఇప్పుడు వార్డ్ మెంబర్లు, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసిలుగా మీరు గెలవడానికి కష్టపడాలని, మీకు అండగా ఉంటానన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నాయకులు రామచంద్ర రెడ్డి, విద్యాసాగర్, ఉపేందర్, బాలేష్, భూపతి, కృష్ణమూర్తి, తమ్మిశెట్టి వీరేశం, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సదస్సును జయప్రదం చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ రెడ్డి.

నవ తెలంగాణ-రాయపోల్ 23



టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సు విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సదస్సు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక "ఉపాధ్యాయ దర్శిని" ప్రధాన సంపాదకులు ప్రకాష్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో "సంక్షోభంలో సామాజిక విలువలు" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, "విద్యారంగ సంక్షోభం-కర్తవ్యాలు" అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ. నరసింహారెడ్డి, ఆట,పాట,మాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క లు వక్తలుగా ప్రసంగిస్తారన్నారు.కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, సాహిత్య అభిమానులు హాజరై విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుంచు నరేందర్, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, మండల ప్రధాన కార్యదర్శి కనకరాజు, సీనియర్ నాయకులు రాములు గౌడ్ , నరసింహులు గౌడ్, మెట్టయ్య, సుగుణాకర్ రెడ్డి, వరప్రసాద్, శ్రీనివాస్, యాదయ్య, రాజకుమార్ ,కనకయ్య, స్వామి, స్వరూప, సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోకుదెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా చీకట్ల రవీందర్ గౌడ్

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం అధ్యక్షునిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన చీకట్ల రవీందర్ గౌడ్‌ను రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భముగా చీకట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతు తన మీద నమ్మకంతో తనను నియమించిన రాష్ట క్షమిటికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసి గౌడ కల్లు గీతా కార్మికులకు అండగా ఉంటానని చెప్పారు. జాతి బిడ్డల సంక్షేమానికి పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్, గౌడ సంఘము నాయకులు మాజీ ఎంపీటీసీ కేక్కర్ల సంపత్ గౌడ్, పచ్చిమట్ల ఎల్లయ్య గౌడ్, పచ్చిమట్ల రాంబాబు గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల సత్యం గౌడ్, ముంజ నారాయణ గౌడ్, ముత్తయ్య గౌడ్, అనాగోని రమేష్ గౌడ్ , ఆకుల శ్రీను గౌడ్ ముంజ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్ల చెరువు పాఠశాలలో అదనపు గదులు నిర్మించండి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ పరిధిలో నర్సాపూర్‌లో గల గుండ్లచెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల కొరకు మళ్లీ ఉపయోగించుకునేందుకు అదనంగా గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మూసి ఉన్న మండల పరిషత్ పాఠశాలను పరిశీలించారు. కేసీఆర్ నగర్‌లో డబుల్ బెడ్ ఇండ్లు నిర్మించే నాటికి నర్సాపూర్ గుండ్ల చెరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు ఉండేవారనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిన తర్వాత దాదాపు 200 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు రావడంతో పాఠశాల భవనం సరిపోక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తాత్కాలికంగా పాఠశాల ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మూడు గదులు ఉపయోగించడానికి అనుకూలంగా ఉన్నాయని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అతి సమీపంలో ఇండ్ల మధ్య దాదాపు ఒకటిన్నర ఎకరం ఖాళీ స్థలం పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాలతో పాటు, ఉన్నత పాఠశాల ఇందులోనే నిర్వహించేందుకు అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంఈఓ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ రఘునందన్ రావుకు అభినందనలు

నవతెలంగాణ- రాయపోల్



మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును రాయపోల్, దౌల్తాబాద్ ౦ండల బిజెపి నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్, సరువుగారి భూపాల్ రెడ్డిలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంపై దేశ ప్రజలకు నమ్మకం ఉంది కాబట్టే మూడోసారి అధికారాన్ని కట్టబెట్టారన్నారు. మెదక్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి, నాయకులు గుమ్మడి శంకరయ్య గుమ్మడి యాదగిరి, గంగిరెడ్డి వేణు, చందు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్, కుమ్మరి నర్సింలు, ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్, బీజేవైఎం అధ్యక్షులు రాజు, మండల ఓబిసి అధ్యక్షులు తుమ్మల గణేష్, శక్తి కేంద్రం ఇంచార్జిలు బోరింగ్ శ్రీనివాస్, చిక్కుడు స్వామి, భాను, రంజిత్, బూత్ అధ్యక్షులు కరుణాకర్, ముత్యంపేట కరుణాకర్, సూరంపల్లి మల్లేశం పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

సిఐటియు జిల్లా కోశాధికారి జి భాస్కర్

నవతెలంగాణ- రాయపోల్



గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తూ ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతూ ముత్యంపేట లింగం మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. భాస్కర్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడి మృదేహానికి కార్మిక సంఘాల నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొమ్మాట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుడిగా పని చేస్తూ గత సుమారు 10 నెలల క్రితం ప్రమాదం జరిగి అనారోగ్యానికి గురై గురువారం లింగం మృతి చెందాడు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని అనేక పోరాటాల ఫలితంగా మంజూరు అయిందని వాటిని కూడా సక్రమంగా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ పథకాన్ని అధికారులు వెంటనే మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే లింగం భార్యకు పంచాయితీలో ఉద్యోగం కల్పించి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అధికారులన్నారు. జిల్లాలో ఎక్కడ చూసిన గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ పథకాలు సక్రమంగా అమలు కావడంలో లోపాలు జరుగుతున్నాయని విమర్శించారు. వాటిని ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలన చేస్తూ

ప్రవేట్ విద్యాసంస్థలు ఫీజులు బుక్స్ రేట్లు తగ్గించాలి

- ఇష్టారీతిన వ్యవహరిస్తే స్కూల్‌లకు తాళాలు వేస్తాం
- బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

సిద్దిపేట, గజ్వేల్‌లో ప్రవేట్ విద్యా సంస్థలలో పుస్తకాలు అడ్మిషన్ ఫీజు యూనిఫామ్‌లను వాళ్లకు నచ్చిన రేటట్లకు అమ్ముతున్నారని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో, గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో ఉన్న ప్రతి ప్రైవేట్ స్కూల్లో సామాన్యులపై అధిక ఫీజు భారం పడుతుందన్నారు. సామాన్యమైన ప్రజలు ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలంటే లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఈ విద్యాసంస్థలపై అధిక ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాన్ని అధికారులు కఠినంగా శిక్షించాన్నారు. విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి పుస్తకాలను అమ్ముతున్న స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు. ముందు పుస్తకాల ఫీజు కట్టించుకొని తర్వాత విద్యాసంస్థలు పిల్లలకు పుస్తకాలు ఇస్తున్నారన్నారు. పుస్తకాల పేరుమీద వ్యాపారం చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం తాగుతూ పుస్తకాలు స్కూళ్లలోనే కొనాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. విచ్చలవిడిగా పైసలు వసూలు చేస్తు స్కూళ్లలో అడ్మిషన్ ఫీజు సాకుతో రూ. 2500-25 వేలు తీసుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థలపై సోదాలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయకపోతే బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థలలో మేమే తనిఖీలు చేసి పుస్తకాలు అమ్ముతున్న వారిపై ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట టౌన్ ప్రెసిడెంట్ కృష్ణపురం లక్ష్మణ్ బాబు, గజ్వేల్ మండల ప్రెసిడెంట్ రాజు, కుకునూరుపల్లి మండల ప్రెసిడెంట్ జిల్లా విద్యార్థి సంఘం కొమ్ము రాజు యాదవ్, నవీన్ యాదవ్, కొమ్ము ప్రవీణ్ యాదవ్,తదితరులు తదిరులు పాల్గొన్నారు. .



బక్రీద్‌ను శాంతియుతంగా జరిపేందుకు సహకరించాలి

- ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులు సహకరించాలని ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు మెమోరండాన్ని అందించారు. జహీరాబాద్ ప్రాంతంలో అక్కడక్కడ కొందరు శాంతియుతాన్ని చెడగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని అలాంటి వారిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. బక్రీద్ పండగ రోజు వ్యర్థాల తరలింపు కోసం ప్రత్యేక వాహనాలను సమకూర్చాలని మున్సిపల్ కమిషనర్ కు డిఎస్పి రామ్మోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అన్ని వర్గాలకు చెందినటువంటి వారు కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకోవడం ఇక్కడి ప్రజల సాంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ ,సభ్యులు అయ్యోబి ,మూపీస్ ,మహబూబ్ గోరి తదితరులు పాల్గొన్నారు.

యువత చేగువేరా అడుగుజాడల్లో నడవాలి : సిఐటీయు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

చేగువేరా 96వ జయంతి సందర్భంగా సిఐటియు కార్యాలయంలో ఆయన ఫోటోకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు నాయకులు రమేష్ మాట్లాడుతూ చేగువేరా తన చుట్టూ ఉన్న పేదరికాన్ని చూసి విప్లవ మార్గాన్ని ఎంచుకున్నాడన్నారు. విప్లవం అనగానే ప్రపంచవ్యాప్తంగా అందరికి గుర్తొచ్చే పేరు చేగువేరా అని అన్నారు. విప్లవ వీరుడిగా, పోరాట యోధుడిగా చరిత్ర పుటల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు సతీష్, పుడ్లిక్, మచేందర్, శివ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల అందజేత



నవతెలంగాణ-న్యా ల్కల్

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత చదువుతోపాటు , మౌలిక వసతులు కల్పిస్తుందని పాఠశాల హెచ్ ఎం సఫీయా సుల్తానా ఈ కార్యక్రమంలో అన్నారు. శుక్రవారం రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కార్యక్రమంలో ఎంపిటిసి నల్లవల్లి మల్లిక ఏపిపిసి చైర్మన్ రామేశ్వరి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో చేర్పించితే మంచి భవిష్యత్తు ఉంటుదన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సఫియా సుల్తానా , ఎంపిటిసి మల్లిక , చైర్మన్ రామేశ్వరి , ఉపాధ్యాయులు , గ్రామస్తులు బసయ్య స్వామి , అంగన్వాడి టీచర్లు , విద్యార్థులు ఉన్నారు ...

రోడ్డు డివైడర్ ను గుద్దుకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-గుమ్మడిదల :

ప్రమాదవశాత్తు రోడ్డు డివైడర్ కు గుద్దుకొని మృతి చెందిన ఘటన గుమ్మడిదల గ్రామంలో చోటు చేసుకుంది .ఎస్సై మహేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల గ్రామానికి చెందిన కాశ బోయిన గణేష్ 26 అనే వ్యక్తి ఇంటి నుండి బయటికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులతో చెప్పి గ్రామంలోని కానుకుంట చౌరస్తా వద్ద అతి వేగంతో వెళ్లి అదుపుతప్పి డివైడర్ కు గుద్దుకొని ప్రమాదవశాత్తు మతి చెందాడని తెలిపారు తండ్రి కాశబోయిన కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సూచించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలి : ఎమ్మెల్యే మాణిక్యరావు



నవతెలంగాణ -జహీరాబాద్

ఖరీఫ్ సీజన్లో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా వ్యవసాయశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. శుక్రవారం ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వ్యవసాయ శాఖ పై శాసన సభ్యులు వ్యవసాయ శాఖ అధికారులతో క్యాంప్ కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలో మండలాల వారిగా ప్రస్తుత సీజన్ కు సంబంధించి కావాల్సిన ఎరువులు, విత్తనాలు వివరాలు మరియు అందుబాటులో ఉన్న ఎరువులు మరియు విత్తనాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయ అధికారులు ప్రవీణ్, నవీన్ కుమార్, వెంకటేష్, లావణ్య మరియు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

మండల ఉపాధ్యాయులతో సమీక్ష



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల పరిధిలోని ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. ఆయా పాఠశాలల పరిధిలో బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని.. ఇప్పటికే ఆయా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ తో పాటు యూనిఫార్మ్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

అన్నింటిలో ఆదర్శప్రాయంగా బసవేశ్వర పాఠశాల

- ప్రిన్సిపల్ సరోజమ్మ



నవతెలంగాణ -జహీరాబాద్

నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యను బోధించడమే లక్ష్యంగా శ్రీ గురు బసవేశ్వర పాఠశాలను స్థాపించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ అన్నారు. స్లం ఏరియాలో పాఠశాలను నడుపుతూ ఎంతోమంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యాదానాన్ని చేయడం జరుగుతుందని అన్నారు తమ పాఠశాలలో తండ్రులు లేనటువంటి పిల్లలకు 50 శాతం రాయితీపై విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో ఎంతోమంది నిరుపేద యువతి యువకులకు ఉపాధ్యాయులుగా విద్యను బోధించేందుకు నియమించుకొని వారి కుటుంబ పోషణకు కూడా తమ వంతు సహకారం చేస్తున్నామని అన్నారు.

విమానాల విన్యాసాలను వీక్షించిన విద్యార్థులు



నవతెలంగాణ-గుమ్మడిదల

దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో నిర్వహిస్తున్నటువంటి విమానాల విన్యాసాలను గుమ్మడిదల మండలం కానుకుంట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తిలకించారు. పాసింగ్ పీరియడ్లో పైలెట్లు చేస్తున్నటువంటి స్కాట్ తదితర కార్యక్రమాలను చూశారు. వాటి గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తము కూడా పైలెట్ కావాలని దృఢ నిశ్చయంతో చదువుకోవాలని హెచ్ఎం నీరజ తెలిపారు.

కంప్యూటర్ ఆపరేటర్ తప్ప...

- అక్కడికి సమయానికి ఎవరూ ఉండరు



నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మండలపరిషత్ ఆఫీస్ (యంపిడిఒ కార్యాలయం)లో కంప్యూటర్ సిబ్బంది తప్ప ఎవరు లేకపోవడం పై పనికోసం వెళ్లిన ప్రజలు మండిపడ్డారు. శుక్రవారం ఉదయం పని కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు నిరాశే ఎదురైంది. తాళం వేసి ఉండటంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. ఎవరూ లేకుంటే సమస్యలను ఎవరికి చెప్పాలన్నారు. దీనిపై ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది కూడా మధ్యాహ్నం వరకు ఎవరు రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

- భారతినగర్ కార్పొరేటర్ సింధు



నవతెలంగాణ-రామచంద్రాపురం:

భారతినగర్ డివిజన్ లోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ సింధు తెలిపారు. శుక్రవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకుగాను జలమండలి అధికారులతో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి పర్యటించారు.ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలో డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ దష్టికి తీసుకు రావడంతో శుక్రవారం జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ లకు ప్రతిపాదనలు పెట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు.అలాగే వర్షాకాలం ఉన్నందున డిసిల్టింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డి.జి.ఎం శివ కృష్ణ, ఏ.ఈ జనార్ధన్,బి.ఆర్.ఎస్ నాయకులు కృష్ణ గౌడ్, జైపాల్, జాకిర్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యూకేజీకే లక్షల్లో వసూళ్లు

సామాన్యుడి నడ్డి విరుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు

- యాక్టివిటీ,డొనేషన్ల పేరుతో అదనపు వడ్డింపులు
- విద్యాహక్కు చట్టానికి తూట్లు
- కోట్లు సంపాదిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గం సభ్యులు కే రాజయ్య





నవతెలంగాణ-పటాన్ చెరు

రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కే రాజయ్య తెలిపారు. సిపిఐ (ఎం) పటాన్ చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఉప తహసిల్దార్ కార్తీక్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను, డొనేషన్ లను అరికట్టాలని, అధిక ఫీజులు చేసే వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేయాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, పేరెంట్స్ కమిటీలను నియమించాలని, సుప్రీంకోర్టు గైడ్ లెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఏం జరుగుతుందో పూర్తిగా పరిశీలించేసి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు, లక్షల రూపాయలు ఫీజుల రూపంలో ప్రైవేటువిద్యాసంస్థలు అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని, ఫీజులను ఎక్కడ నిర్ణయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎవరికి వారే ఫీజులు నిర్ణయించుకొని ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు, ఇటువంటి వారిపైన క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని ఆయన అన్నారు. అధిక ఫీజులు, యాక్టివిటీ,డొనేషన్ల పేరుతో అదనపు వడ్డింపులకు రసీదులు ఉండవన్నారు. అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థల ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. స్టేషనరీ అమ్మడం ద్వారా కూడా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని, మార్కెట్ రేట్ల కంటే అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు.విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలనీ రాజయ్య డిమాండ్ చేశారు. పేరెంట్స్ కమిటీ ద్వారానే ఫీజుల నియంత్రణ జరగాలని చెప్పినప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదని విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

ఉభ చెరువు వద్ద వెంచర్ అనుమతులను రద్దు చేయాలి

- రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అధికారులు కుమ్మకు
- డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ఉభ చెరువు (మినీ ట్యాంక్ బండ్) కట్టను ధ్వంసం చేసి రోడ్డు వేసిన వెంచర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని, ఉభ చెరువు (మినీ ట్యాంక్ బండ్) ను రక్షించాలని డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉభ చెరువు కట్టను సందర్శించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఉభ చెరువు 99 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద కట్టను ధ్వంసం చేసి సంజీవని లేక్సిటి యజమాన్యం వెంచర్‌ను నిర్మించడం చట్ట విరుద్ధంగా ఉందని అన్నారు. యజమాన్యం విచ్చలవిడిగా ఉభ చెరువు కట్టను తొలగించడం మూలంగా కట్టను తొవ్వడంతో చిన్నపాటి వర్షాలకే కట్టలో నుంచి వాటర్ లీకేజీ కావడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా గనుక కొనసాగితే భారీ వర్షాలకు ఈ కట్ట తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కట్టను మరమ్మతులు చేయించి కాపాడవలసిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు ఊబా చెరువు కట్టను ధ్వంసం చేసి అక్రమంగా రోడ్డు వేసిన సంజీవని లేక్ సిటీ వెంచర్ యజమాన్యం పైన చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా 5 కోట్ల నిధులు ఖర్చుపెట్టి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మించారని అన్నారు. పట్టణ ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగపడే ఉభ చెరువును కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమార్కులు చేసి ధ్వంసం చేశారన్నారు. చెరువు పక్కనే ఉన్న ప్లాట్ల వెంచర్‌కు అసలు రోడ్డు లేదని, కానీ ప్రభుత్వ అధికారులు వెంచర్ కు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.. వెంచర్ల యజమానులు అధికారులు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చెరువు కట్టను ధ్వంసం చేయడంతో చెరువులో నీళ్ల లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు ఆయకట్ట రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు పెద్ద ఎత్తున పట్టణ ప్రజలకు, ఆయకట్టు రైతులకు నష్టం జరుగుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. బంగారు మైసమ్మ గుడి ధ్వంసం చేసిన వెంచర్ యాజమాన్యం పై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సంజీవని లేక్ సిటి వెంచర్ అనుమతులు ను రద్దు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సదాశివపేట పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ప్రశాంత్, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట మినీ ట్యాంక్ బండ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట్ మున్సిపాలిటీ పరిధి లోని సర్వే నంబర్ 399లో గల మినీ ట్యాంక్ బండ్ ఉబ చెరువు కట్టను కొందరు పగులగొట్టి రోడ్డు వేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని టి జేఏసీ నాయకులు శుక్రవారం కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజేఏసీ చైర్మన్ కొత్త గొల్ల సత్తయ్య యాదవ్ మాట్లాడుతూ చెరువు ఆయకట్టపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని అన్నారు. పట్టణ సుందరీకరణ భాగంగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సదుద్దేశంతో ప్రభుత్వం మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిందన్నారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ స్వ లాభం కోసం ధనార్జన ధ్యేయంగా పెట్టుకొని ఉబ్బ చెరువు ఆయకట్టకు గండికోటి చెరువు భూభాగం లో నుంచి వెంచర్ కు వెళ్లడానికి తవ్వేశారని అన్నారు. అప్రోచ్ రోడ్డు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసిన బ హిత డెవలపర్స్, సంజీవిని లేఖ సిటీ వెంచర్ డిటిసిపి లేఅవుట్ అనుమతులను రద్దు చేయాలని కోరారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర నాయకురాలు పెద్ద గీత మాదిగ, టౌన్ ప్రెసిడెంట్ కాజా పాషా, కవిత పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

- వెంచర్లకు అక్రమంగా మట్టిని తరలించడం ఆపాలి
- రెవెన్యూ,మైనింగ్ అధికారులు చొరవ చూపాలి.
- తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సింహులు డిమాండ్

నవతెలంగాణ-కొండాపూర్

మాందాపూర్ గ్రామంలో 98 సర్వే నెంబర్‌లో అసైన్డ్ భూముల గుట్టల నుండి అక్రమంగా వెంచర్లకు మట్టిని తరలించొద్దని సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నరసింహులు మాట్లాడుతూ... మైనింగ్, రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రలో ఉండడం వలన మాందాపూర్ గ్రామంలో గల 98 సర్వేనెంబర్ లోని అసైన్డ్ భూముల గుట్టలను తొలసి అక్రమ వెంచర్లల్లో రోడ్లకు ఉపయోగిస్తున్నారని, రెవెన్యూ,మైనింగ్ అధికారులు మొద్దు నిద్ర వీడాలని అక్రమ వెంచర్లకు మట్టిని తరలిస్తున్న వెంచర్ల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మండలంలో మునిదేవునిపల్లి సిహెచ్ కోనాపూర్ మాందాపూర్ గుట్టల నుండి అక్రమంగా మట్టిని అమ్ముకుంటున్నారని వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి ఆపాలని అన్నారు. వ్యవసాయ భూములు వెంచర్లుగా మారుతున్నాయని, ఆహార కొరత ఏర్పడే పరిస్థితులు ఎదురౌతున్నాయని, అనుమతులు లేకున్నా వెంచర్లను నిర్వహిస్తూ ప్లాట్లను అమ్ముతూ లాభాలు గడిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కార్యదర్శి రాజయ్య మాట్లాడుతూ మండల అధికారులు మొద్దు నిద్రలో ఉండడం వలన ఇలాంటి అనుమతి లేని వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అనుమతులు లేని వెంచర్లను వెంటనే ప్రభుత్వం సీజ్ చేయాలని,అధికారులు చొరవ చూపితేనే అక్రమ వెంచర్లు ఏర్పడవు అని అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై మండల పర్యటనలు నిర్వహిస్తామని అధికారుల దష్టికి తీసుకొస్తామని అధికారులు వెంటనే చదవ చూపని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, సంజీవయ్య, రవికుమార్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శప్రాయుడు వెంకటయ్య

- వికలాంగుడైన మానసిక ధైర్యంతో ముందుకు



నవతెలంగాణ-జహీరాబాద్

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ఆదర్శప్రాయునిగా నిలిచిన వికలాంగుడైన వెంకటయ్య తాను నేర్చుకున్నటువంటి విద్యను తనలాంటి వారికి ఉచితంగా విద్య బోధించడంతోపాటు యూకేజీ నుండి పదవ తరగతి వరకు పాఠశాలను విజయవంతంగా నడిపిస్తున్నారు. ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు విద్య దాతగా పేరుగాంచినడని చెప్పడంలో అతిశయోక్తి కాదు. జహీరాబాద్ పట్టణంలో మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలను నిర్వహిస్తున్న వెంకటయ్య పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పదవ తరగతి నందు 10.10 జిపిఏ సాధించేందుకు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శప్రాయుడిగా నిలిచారు.. ఎప్పుడు కూడా వికలాంగుడిని అన్న ఆలోచన కూడా తనకు రాలేదని తనలాంటి ఇబ్బందులు నిరుపేద విద్యార్థుల విద్యార్థులకు రాకూడదన్న లక్ష్యంతోనే పాఠశాలలో ఏర్పాటుచేసి ఈరోజు ఈ స్థాయికి ఎదగలిగినానని వెంకటయ్య అన్నారు. మాణిక్ ప్రభు మందిరంలో పాఠశాలను కొనసాగిస్తూ నేడు మార్కండేయ మందిరం వరకు తమ పాఠశాలను విస్తరించడం జరిగింది. జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరితోపాటు వివిధ పార్టీలకు చెందినటువంటి నాయకులు అందరూ సహకరించినందుననే తాను ఈ స్థాయికి రాగలిగినానని అన్నారు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం సహకరిస్తే మునుముందు సొంత భవనాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేస్తానని అన్నారు.

సామూహిక అక్షరాభ్యాసాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నేతృత్వంలో నగదు బహుమతులు అందజేశారు. నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం కృష్ణ బృందావన్ కాలనీలో నూతనంగా నిర్మించిన జలమండలి వాటర్ ట్యాంకును పరిశీలించారు. త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలో ఐదు భారీ రిజర్వాయర్లు అందుబాటులోకి తీసుకొని వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జలమండలి జీఎం నారాయణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ విప్లవ కెరటం చేగువేరా

- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్,
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్



నవతెలంగాణ-సంగారెడ్డి

అమెరికన్ సామ్రాజవాదంపై తిరుగుబావుట ఎగరవేసిన ఎర్ర సూర్యుడు గొప్ప మానవతావాది ప్రపంచ విప్లవ కెరటం చేగువేరా అని చేగువేరా జీవితాన్ని యువత ఆదర్శప్రాయంగా తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ అన్నారు. శుక్రవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో చేగువేరా 96వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. విప్లవం అనగానే ప్రపంచవ్యాప్తంగా అందరికి గుర్తొచ్చే పేరు ఎర్నెస్టో చేగువేరా అని అన్నారు. విప్లవ వీరుడిగా, పోరాట యోధుడిగా చరిత్ర పుటల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాడు అని అన్నారు. చేగువేరా స్పూర్తి తో విద్యార్థులు విద్యారంగం ఎదురుకుంటున్న సమస్యలపై పోరాడాలన్నారు. యువత నిరుద్యోగ సమస్య మీద పోరాడి ఉద్యోగాలు సాధించుకోవాలని, కార్మికులు కార్మిక హక్కులకోసం, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి బాలరాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, ప్రజా సంఘాల నాయకులు రేవంత్ కుమార్, ప్రవీణ్, దత్తు, శ్యామ్, సమీర్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


16న నవాయతన రామ శిలా యాత్ర

- తోపాజి అనంత కిషన్

నవతెలంగాణ-సంగారెడ్డి: ఈనెల 16న నవాయతన రామశిలాయాత్ర మహోత్సవం విజయవంతం చేయాలని విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్, ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డిలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 1 గంటల మధ్యలో నామయతన శ్రీరామ శిలాయాత్ర పోతిరెడ్డిపల్లి సంగ మేశ్వర ఆలయం నుండి ఫసల్వాది ఆశ్రమం వరకు ప్రారంభం అవుతుందని అన్నారు. విద్యాపీఠం సిద్ధాంతి డాక్టర్ మహేశ్వర శర్మ 57 మంది వేద పీఠ బృందం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా నుండి వచ్చారని అన్నారు. ప్రపంచంలోనే ఒకే శీలలో పది విగ్రహాలు చెక్కడం మొదటిసారి అని అన్నారు. ఈ యాత్రలో జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయవంతం చేయాలని కోరారు.శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి మాట్లాడారు. పంచాయితన దేవాలయాల లో భాగంగా ప్రధాన దేవాలయానికి ఈశాన భాగములో వేసర పద్ధతిలో శ్రీ నవాయతన శ్రీరాముని భవ్య దేవాలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.

ఎంపీ షెట్కార్‌ను పీసీసీ అధ్యక్షులుగా నియమించాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఎంపీ సురేష్ శెట్కార్ ని పిసిసి అధ్యక్షులుగా నియమించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ప్రకాష్ రాథోడ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్ కోరారు.. తెలంగాణ ఉద్యమం నాయకుడిగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా శాసనసభ్యులుగా డిసిసిబి అధ్యక్షులుగా పార్లమెంటు సభ్యులుగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సురేష్ షెట్కార్‌కు పిసిసిగా అవకాశం ఇస్తే... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు మిగతా వారందరికీ న్యాయం జరుగుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి , కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలో తీసుకురావడానికి ఆయన చాలా కృషి చేస్తాడని అన్నారు.. ఈ కార్యక్రమంలో సర్దార్ నాయక్ బస్వరాజ్ పటేల్ ప్రేమసింగ్ మోహన్ నాయక్ దేవిదాస్ నారాయణ గోపాల్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 15 జూన్ 2024 | www.navatelangana.com

శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవలు

- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ మూడవ వార్షికోత్సవంలో భాగంగా అమ్మ వారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాజపేట్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట స్థానిక ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, ఎంపీటీసీలు స్వప్న దుర్గారావు, జ్యోతి సిద్దిరెడ్డి మాజీ సర్పంచ్‌లు సరిత సాయగౌడ్, యమిరెడ్డి, మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శ్రీను నాయక్, నార్ల సాయిలు, గోపాల్‌రావు, కార్యకర్తలు పాండురగరావు, బాబాగౌడ్, సయ్యద్ అలీ, ఆంజనేయులు, సంతోష్ గౌడ్ ముదిరాజ్, సంఘం నాయకులు గోపాల్, కిషన్, రాములు, నల్లపోచయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం

- అందజేసిన జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుమ్మడి శివకుమార్‌కు ప్రమాదవశత్తు భుజం వెన్ను ముక్కు విరిగింది. ఈ విషయం తెలుసుకున్న శివంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన వంతు సహాయంగా పదివేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ సయ్యద్ సలీం, గ్రామస్తులు శివకుమార్, రాములు, సయ్యద్ గౌస్, రాహుల్, మణికుమార్, శేఖర్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

గో హత్య నిషేధించాలంటూ పాపన్నపేట ఎస్సైకి వినతి పత్రం



నవతెలంగాణ-పాపన్నపేట

హిందువుల ఆరాధ్య దైవం అయిన గోవుల హత్య నిషేధించాలని, బిజెవైయం మండలశాఖ తరుపున పాపన్నపేట ఎస్ఐ నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఎస్సైని కలసి జంతువుల హత్య నిషేధ చట్టం ప్రకారం గోవధ నిషేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం మండల అధ్యక్షులు జగదీశ్వర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి బువనుకుమార్, భారత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యా బోధన

- ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి నెల్లూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పరిశీలించడం జరిగింది. అక్కడున్న స్కూల్ పరిసరాలను పరిశీలించారు. బడిబాట కార్యక్రమం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట ప్రభుత్వం నిధులు విడుదల చేయడం తో గదులన్నీ ఆలాదకరంగా రూపుదిద్దుకోవడం సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించారు. పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు సక్రమంగా పోషకారాన్ని అందిస్తున్నారని అంగన్వాడి టీచర్ సుభాషిని అడిగారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, ఇంచార్జి ఎంపీడీవో విగ్నేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, అంజిరెడ్డి, నిరంజన్ రెడ్డి, గుర్రం రాజు, బాబు గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హనుమంతపూర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాల్ ఒకటవ వార్డు హనుమంతపూర్ పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నూతనంగా చేరిన చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, ఎంఈఓ బుచ్యా నాయక్‌లు హాజరై చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్, ఉపాధ్యాయులు అభిలాష్, అంగన్వాడి టీచర్ పుష్ప తదితరులు ఉన్నారు. అదేవిధంగా నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ శ్రీనివాస గుప్తా హాజరై చిన్నారులచేత అక్షరాభ్యాసం చేయించారు.

చీపుర్లతో ఊడుస్తున్న విద్యార్థులు

- అపరిశుభ్రంగా ప్రభుత్వ పాఠశాలలు
- విద్యార్థులే స్కావెంజర్లైన వేళ
- స్కావెంజర్లను వెంటనే నియమించాలని గ్రామస్తుల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నాణ్యమైన విద్యను విద్యార్థులందరికీ అందించాలని కృతనిష్చయంతో ఉన్నప్పటికీ పాఠశాలల్లో అపరిశుభ్రతంగా ఉన్నాయని పాఠశాలలను రోజు ఉడ్చే నాధుడే కరువయ్యాడని పలువురు ఆరోపిస్తున్నారు, నిజాంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులు తమ బడిని తామే చీపురు కట్టలు పట్టుకొని తరగతి గదులను ఊడ్చుకుంటున్నారు. మండల పరిధిలోని గ్రామాలలో నీ ప్రభుత్వ పాఠశాలలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయని మండలంలోని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వము స్కావెంజర్లను తొలగించి గ్రామపంచాయతీ కార్మికుల చేత పాఠశాలలను పరిశుభ్రం చేసే కార్యక్రమం చేపట్టిందని గ్రామాలను పరిశుభ్రం చేయడానికి సమయం సరిపోతలేదని స్కూల్లను కూడా పరిశుభ్రం చేయాలంటే సమయం సరిపోవడం లేదు అంటూ పలువురు పారిశుద్ధ కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలలను శుభ్రం చేయాలి కానీ అవి ఏమీ పట్టించుకోకుండా రెండు మూడు రోజులకు ఒకసారి పాఠశాలలను శుభ్రం చేస్తున్నారని, ఈ విధంగా చేసినట్లయితే పిల్లలకు వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలను చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వము స్కావెంజర్లను నియమించినట్లయితే విద్యార్థులకు పని తప్పుతుందన్నారు. లేకుంటే విద్యార్థులు చదువులో వెనుకబడే పరిస్థితి ఏర్పడుతుంది ఆ దుమ్ము ధూళితో విద్యార్థులకు వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి వెంటనే పాఠశాలలను శుభ్రం చేయడానికి స్కావెంజర్ల నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ 8 మంది విద్యార్థులు ఎంపిక

- ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య



నవతెలంగాణ-వెల్దుర్తి

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఫలితాలు శుక్రవారం విడుదల అయ్యాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అన్నారు. అందులో భాగంగా పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులు ఈ స్కాలర్షిప్‌కు అర్హత సాధించారన్నారు. వీరికి ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున ఐదు సంవత్సరాల వరకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు రూ.60 వేల రావడం జరుగుతుందన్నారు. 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షలకు అర్హులన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మకమైన స్కాలర్షిప్ కు వెల్దుర్తి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన జి. అక్షయ, ఏ శ్రీ కీర్తన, జే శ్రీలేఖ, ఏ అశ్విత, ఎస్ మేఘన, పి దినేష్, కే ఈశ్వర్, ఎల్ రిశ్వంత్, అనే విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. విద్యార్థిని విద్యార్థులను ఎంఈఓ యాదగిరి ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

అంగన్ వాడి విద్యార్థులకు బ్యాగులు పలుకలు పంపిణీ

- విద్యార్థులకు అండగా నిలిచిన బెస్త ఆంజనేయులు ముదిరాజ్



నవతెలంగాణ-చిలిపిచెడ్

మండల పరిధిలోని సోమక్కపేట గ్రామంలో అంగన్ వాడిలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు బెస్త ఆంజనేయులు ముదిరాజ్ విద్యార్థులకు కుర్చీలు, బ్యాగులు, పలకలు అందజేశారు. ఈ సందర్భంగా బెస్త ఆంజనేయులు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగడివాడిలో బోధన అందించడం జరుగుతుంది కాబట్టి నా వంతు సహాయంగా అంగన్వాడి విద్యార్థులకు బ్యాగులు పలుకలు కుర్చీలు అందజేయడం జరిగిందన్నారు. అంగన్ వాడి టీచర్ సిద్ధమ్మ మాట్లాడుతూ అంగన్వాడి విద్యార్థులకు చీరలు బ్యాగులు పలకలు అందజేసిన బెస్తఆంజనేయులుకు విద్యార్థులు తల్లిదండ్రులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విశ్వంభస్వామి, కాంగ్రెస్ నాయకులు బెస్త దుర్గచలం, బెస్త సంగయ్య, అంగన్వాడీ టీచర్ సిద్ధమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం..



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

మండలం కేంద్రంలో 9వ అంగన్వాడీ సెంటర్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని మండల పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. 3 సంవత్సరాల పై బడినటువంటి చిన్నారులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు పలకలపై అక్షరాలను దిద్దుతూ అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పాలు గుడ్లు పౌష్టికాహారంతో పాటు కేంద్రాలలో పిల్లలకు ప్రత్యేకంగా ఆటపాటలతో విద్యాభ్యాసాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు సరళ టీ సరూప చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న విస్తరణాధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామములో గుమ్మాల రామస్వామి పొలాన్ని సందర్శించడం జరిగిందనీ మండల విస్తరణాధికారి గణేష్ అన్నారు వారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. పొలములో జనుము పంట వేసిన రైతుల పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి రైతు జనుమ, జీలుగా పచ్చిరొట్ట విత్తనాలను ఉపయోగించుకోవాలనీ, వీటి వాడకం వల్ల భూమి మంచిగా పచ్చి రొట్టె ఎరువుగా తయారవుతుందన్నారు. ఈ జనుము పంట పెట్టిన పూవు దశ వచ్చిన తర్వాత దున్నాలి దున్నె ముందు రోటివేటర్‌తో దున్ని తర్వాత సింగిల్ సూపర్ ఫాస్పేట్ దుక్కిలో వేయడం ద్వారా మొక్కలకు పచ్చి రొట్టె ఎరువుగా తయారవుతుందన్నారు. దీని ద్వారా సూక్ష్మ పోషకాలు అందడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు

భూ నిర్వాసితులతో ఆర్డిఓ సమావేశం



నవతెలంగాణ-నర్సాపూర్

రీజనల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న శివంపేట మండల పరిధిలోని గుండ్లపల్లి, పాంబండ, ఉసిరిక పల్లి, పోతుల గూడ, లింగోజిగూడ, కొత్తపేట్ గ్రామాలకు చెందిన రైతులతో శుక్రవారం భూసేకరణలో భాగంగా నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదికలో ఆర్డిఓ జగదీశ్వర్‌రెడ్డి భూ నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి అవార్డు ఎంక్వయిరీ చేశారు. ఈ సందర్భంగా రైతుల కోల్పోతున్న భూముల వివరాలను తెలియజేశారు. భూములకు సంబంధించిన పొరపాట్లు ఏమైనా ఉంటే తమకు దరఖాస్తు ఇచ్చినట్లయితే వాటి పైన విచారణ జరిపి సరిచేసి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు

నందిగామ గ్రామంలో ప్రత్యేక అధికారి పర్యవేక్షణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శుక్రవారం నాడు మండల ప్రత్యేక అధికారి ఎం గోవిందు డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండకుంటే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలన్నారు. ఇలా చేయడం వలన మలేరియా లాంటి విష జ్వరాలు రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రైమరీ స్కూల్ లను సందర్శించి విద్యార్థుల హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అరిఫ్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణాధికారి కావేరి అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి, సీత రామయ్య, ఆశా వర్కర్ గౌరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని

- జాతీయ మాల మహానాడు
- యువజన జిల్లా అధ్యక్షులు దాడిగా నరేష్

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో అధిక పీసులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు యువజన జిల్లా అధ్యక్షులు దాడిగా నరేష్ అన్నారు, శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి బుచ్చానాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలలోని పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలల్లో అమలు కావడం లేదన్నారు. ఈ విషయమై గత రెండు సంవత్సరాలుగా తమరికి విజ్ఞప్తి చేస్తున్న ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా మండల విద్యాధికారులు ఒకసారి ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి పేద విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

పేద విద్యార్థులకు చేయూత

- ఉచిత విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన పి.ఎన్.రెడ్డి పాఠశాల యజమాన్యం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని పిఎన్.రెడ్డి పాఠశాల యాజమాన్యం ఇద్దరూ నిరుపేద విద్యార్థులకు చేయూతను అందించేందుకు ముందుకు వచ్చింది. నర్సాపూర్ పట్టణానికి చెందిన ఓ, ఒంటరి మహిళలకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిని చదివించేందుకు ఆమెకు ఆర్థిక సోమత లేకపోవడంతో నర్సాపూర్ పట్టణంలోని కోర్టులో జడ్జిని ఆశ్రయించింది. దీంతో జడ్జి అనిత కోరిక మేరకు పి.ఎన్.రెడ్డి పాఠశాల చైర్మన్ నరసింహారెడ్డి ముందుకు వచ్చి ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించేందుకు ఒప్పుకొని పాఠశాలలో అడ్మిషన్ చేసుకున్నారు, తన పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా కృషి చేసిన జడ్జి అనితకు, ఉచిత విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన పిఎన్. రెడ్డి పాఠశాల చైర్మన్ నరసింహారెడ్డికి ఒంటరి మహిళ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది స్వరూప ఉన్నారు.

పిడుగు పడి మృతి చెందినా ప్రమాద భీమా చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్



నవతెలంగాణ-మెదక్ టౌన్

పిడుగు పడి మృతి చెందిన వారికి ఐదు లక్షల ప్రమాద భీమా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా పోడు సాగు భూముల ఇండ్లు ఇండ్ల స్థలాల సాధనకై జిల్లా సదస్సు కేవలం కిషన్ భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి . ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా కార్యదర్శి కే. మల్లేశం మాట్లాడుతూ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ధరణిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కౌలు రైతులు 6, 57 7 దరఖాస్తు చేసుకున్నారని అన్నారు, కౌలు రైతులకు వానకాలం పంట నుంచి రూ. 12 వేల 500లు చెల్లించాలని భూమిలేని వ్యవసాయ కూలీలు 1,26, 400 మంది అభయ హస్తం పథకం కింద దరఖాస్తు చేసుకున్నారు. రూ.12 వేల 500లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు కొత్త రేషన్ కార్డులు పింఛన్లు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.25 వందలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పై సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాడి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం పేదల పక్షాన నిలబడుతుందన్నారు. పేదలకు ఇచ్చిన హామీలు పథకాలు అందించే వరకు పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. వర్షాకాలం సీజన్లో గ్రామాలలో అంటువ్యాధులు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గీత, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష గౌడ్, సంఘం నాయకులు ఐలయ్య, నాగమణి, యాదగిరి, నయీమ్ భాయ్, అంజమ్మ, సిద్దమ్మ, సాయమ్మ, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్ క్వాస్‌కు ఎంపికైన పొడిచన్‌పల్లి పీహెచ్‌సీ



నవతెలంగాణ-పాపన్నపేట

నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ ప్రోగ్రాం క్రింద పొడిచన్‌పల్లి పీహెచ్‌సీ ఎంపికైనట్లు జిల్లా వైద్య అధికారి శ్రీరాం ప్రకటించారు. శుక్రవారం ఆయన డాక్టర్ నవీన్‌తో కలసి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కీం క్రింద ఎంపి కైన ఆసుపత్రుల అభి వృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. ఈ నెల 20 న నిర్వహించే నట్టల నివారణ కార్యక్రమం జయ ప్రదం చేయాలని కోరారు. ఆసుపత్రిలోని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ దీక్ష, శ్రీనివాస్ రెడ్డి, ఇందిర, పల్లవి, భద్రప్ప, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానమవుతుంది


- సిద్దిపేట జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్



నవ తెలంగాణ-కొండపాక

రక్త దానం చేస్తే ఆపదలో ఉన్నవారికి ప్రాణాన్ని కాపాడిన వారమవుతామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక సందర్శన చేశారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును పరిశీలించారు. రక్త దానం యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్య సిబ్బందికి వివరించారు. రక్తదానం మరొకరికి ప్రాణదానం లాంటిదని రక్తదానం మరొకరికి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి తద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. అలాగే రానున్న వర్షాకాలంలో నీటి ద్వారా(అతిసార వ్యాధి, నీళ్ల విరోచనాలు, వాంతులు, డయేరియా పచ్చకామెర్లు, గ్యాస్ గ్యాస్ట్రో ఎంట్రైటిస్) కీటక జనత వ్యాధుల (మలేరియా, డెంగ్యూ , చికెన్ గున్యా ,ఫైలేరియా మెదడు వాపు)పైన ముందస్తు నివారణ చర్యల పైన ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఐపి ఓపి సంఖ్య పెంచాలని సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, వైద్య అధికారులు, డాక్టర్ శ్రీధర్, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ రజని, ఏవో రవీందర్ రెడ్డి, డానియల్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



నవ తెలంగాణ - కొండపాక

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏ డి ఏ బాబు నాయక్ తెలిపారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని కుకునూరు పల్లి గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని , టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల వారు కల్తీ విత్తనాలు విక్రయించవద్దని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పమన్నారు అదేవిధంగా ప్రతి దానికి లైసెన్సులు కలిగి ఉండాలని, బిల్ బుక్కులు మెయింటైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

తై బజారు వేలం పై ప్రకటన విడుదల చేసిన ఎంపీ ఓ

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రం తై బజారు వేలం ఈ నెల 19 న బుధవారం ఉదయం 11 గం. నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించనున్నారని మండల ప్రత్యేక అధికారి, ఎంపిఓ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తై బజారు వసూలు చేసుకునే కాలాన్ని 01/07/2024 నుంచి 31/03/2025 వరకు నియమించారని, వేలంలో అత్యధిక ధరకు వేలం పాట పాడిన వారికి దక్కుతుందని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయితీకి ఎలాంటి బాకీ ఉండకూడదని, (యాభై వేలు) డిపాజిట్ చేయాలని, తై బజారు దక్కించుకున్న వారు డిపాజిట్ మొత్తాన్ని కలుపుకుని వేలానికి సగం రుసుము వెంటనే చెల్లించి రసీదు పొందాల్సి ఉంటుందని, మిగతా సగం రెండు నెలలలోపు అనగా సెప్టెంబర్ నెల లోపల చెల్లించాలని వివరించారు. గ్రామ పంచాయితీలో నిర్ణయించిన ధరల ప్రకారమే తై బజారు వసూలు చేయాలని, 2023-24 లో వసూలు చేసిన ధరలనే 2024-25లో వసూలు చేయాలని పేర్కొన్నారు. అత్యధికంగా వేలం పాట పాడి దక్కించుకున్న వారు 3 శాతం స్టాంప్ డ్యూటీ చెల్లించి ఒప్పంద పత్రమును రిజిష్టర్ చేసుకోవాలని, అలాగే 5 ఖాళీ చెక్కులను గ్రామ పంచాయితీకి సమపర్పించాలని పేర్కొన్నారు. వేలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వార్డు సభ్యులు పాల్గొనడానికి అనర్హులని, వేలం పాట నిర్ణీత ధర రానట్లయితే వెలాన్ని రద్దు చేసే లేదా తిరిగి నిర్వహించే అధికారం ఈ.ఓకు ఉంటుందన్నారు. ఈ వేలం పాట మండల ప్రత్యేక అధికారి, ఎంపిఓ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని ప్రజలకు తెలియ జేశారు

భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ధరణి భూ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొండాపూర్ మండలంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 17వేలకు పైగా ధరణి భూ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఇవి అత్యధికంగా సన్న చిన్నకారు రైతులవే అన్నారు. ప్రభుత్వం మారినా ధరణి లో రైతుల సమస్యలు పరిష్కారం గాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొండాపూర్ మండలంలోని అసైన్డ్ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టించుకోని అధికారులు రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యం.నర్సింలు మండల కార్యదర్శి రాజయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని ఎస్సీ కాలనిలోని ఎంపీపీఎస్‌లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కర్రోల్ల విజయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.ఐలయ్య హాజరయ్యారు. అనంతరం మాజీ వార్డు సభ్యులు జంగిటి బిక్షపతి స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, బీజేఆర్ యూత్ నాయకులు పలకలను విద్యార్థులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. బాలమల్లు, సీఆర్పీ కనకరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శనిగరంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని శనిగరం గ్రామ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నూతన పలకలు అందించి ఓనమాలు రాయించారు. రానున్న రోజులలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపల్లి స్వప్న శశిధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ వనిత, లావణ్య, ప్రధానోపాధ్యాయుడు తోగిటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు శైలజ, శ్రీలత, గీతాదేవి, వెంకటేశ్వర్లు, మమత, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నవతెలంగాణ-నంగునూరు

భవిష్యత్తులో మంచి ప్రణాళికలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఇంచార్జ్ మండల విద్యాధికారి యాదవ రెడ్డి తెలిపారు. శుక్రవారం నంగునూరు మండల వనరుల కేంద్రంలో తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సంబంధించిన పుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు హైస్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి మోహన్ బాబు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీఆర్పీ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాలు



నవతెలంగా-వర్గల్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఒకటో తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. బడి ఇడు పిల్లలు అందరు బడిలోనే ఉండాలని అన్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఓ వెంకటేశ్వర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, సిఆర్పీ యాదగిరి మరియు ఉపాధ్యాయ బృదం పాల్గొన్నారు.

అమ్మన చంద్రారెడ్డికి సాహిత్య పురస్కారం



నవతెలంగాణ - సిద్దిపేట

కవి అమ్మన చంద్రారెడ్డి శతక పద్య రచనలో చేస్తున్న విశేష కృషికి శ్రీ వాణీ సాహిత్య పరిషత్ సంస్థ ప్రతి యేటా అందించే సాహిత్య పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రచించిన శ్రీ పంచముఖ వీరాంజనేయ శతకానికి పెందోట సాహిత్య పురస్కారం ప్రకటించినట్లు, త్వరలో సంస్థ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు. పురస్కారం రావడం పట్ల ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడీ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ -నంగునూరు

బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంగునూరు అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తహసీన్ సుల్తానా, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తోట పద్మ రాజెల్లవ్వ, ఇందిరా, లక్ష్మి, విమలా, లక్ష్మి, ఆయాలు హాజరైనారు.

వారసంత వేలం వాయిదా

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల, కూరగాయల వారసంత 2024-25 ఏడాది నిర్వహణకు గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణం వద్ద ఎంపీడీఓ లక్ష్మప్ప, ఎంపీఓ విష్ణు వర్దన్ సమక్షంలో శుక్రవారం వేలం నిర్వహించారు. వేలంలో నిర్ణీత ధరకు తక్కువ పలకడంతో వాయిదా వేసామని తిరిగి యథావిధిగా వేలం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. పంచాయితీ కార్యదర్శి ప్రణిత్ రెడ్డి, కారోభార్ బోనగిరి లక్ష్మన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

మోంటేస్సరీ నారాయన హై స్కూల్స్ పై చర్య తీసుకోవాలి

- ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కార్యదర్శి ఎం అడవయ్య



నవతెలంగాణ -జహీరాబాద్

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అడ్మిషన్లు తిరస్కరిస్తున్నటువంటి మౌంట్ శ్రీ పాఠశాల, నారాయణ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్పిఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. 2016 ఆర్ పి డబ్ల్యు డ చట్టాన్ని ఉల్లంగిస్తున్న ప్రయివేట్ విద్య సంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఇచ్చినట్టు తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అడ్మిషన్స్ నిరాకరిస్తున్న జహీరాబాద్ పట్టణంలోని మోంటెస్సరి, నారాయణ హై స్కూల్పై పై జహీరాబాద్ ఎంఈఓ బస్వారాజు కి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జహీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కొణింటి నర్సిములుతో కలిసిమాట్లాడారు.. న్యాల్కల్ మండలం హాద్నూరా గ్రామానికి చెందిన కార్తిక్ తండ్రి నర్సిములు అనే విద్యార్థి ప్రత్యేక అవసరాలు కలిగి ఉన్నారని అన్నారు ప్రస్తుతం జహీరాబాద్ పట్టణంలోని మంటేస్సరీ హై స్కూల్ లో చదువుతున్నారని, 2024-25 విద్య సంవత్సరాలనుండి అడ్మిషన్ ఇవ్వలేమని పాఠశాల యాజమాన్యం చెప్పడం సరైంది కాదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థికి ప్రయివేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు రాజు కుమార్, మచ్చేందర్, వాజీద్ తదితరులు పాల్గొన్నారు .

రాయసముద్రం చెరువు ప్రాంతంలో గ్యాంగ్ వర్క్ తో శుభ్రం



నవతెలంగాణ-రామచంద్రాపురం:

రామచంద్రాపురం పట్టణంలోని రాయసముద్రం చెరువు ప్రాంతంలో శుక్రవారం కార్పొరేటర్ పుష్ప ఆధ్వర్యంలో గ్యాంగ్ వర్క్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయించారు. రాయసముద్రం చెరువు వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్ ఇరువైపులా చెత్తాచెదారాన్ని వేయడంతో చాలా రోజులుగా దుర్వాసన వెదజల్లి అక్కడ రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా తయారయింది. ఈ విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకు రావడంతో శుక్రవారం డిప్యూటీ కమిషనర్ సురేష్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప మాట్లాడుతూ కొందరు ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారం పడేయడం మూలంగా దుర్వాసన వెదజల్లి అనారోగ్య పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అధికారులు చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి, ఎర్ర మల్లి, సీఎం మల్లేష్, మల్లికార్జున్, సుమన్, శ్రీను, శోభా, రజిని తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేస్తాం

- జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి





నవతెలంగాణ -నంగునూరు

ఉపాధ్యాయ బదిలీలు పూర్తికాగానే ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు వస్తారని దీని ద్వారా పాఠశాలలను బలోపేతం చేస్తామని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో గల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులచే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో లాంగ్వేజ్ సబ్జెక్టు టీచర్లు పూర్తిస్థాయిలో లేరని ఈ బదిలీల ద్వారా పాఠశాలలో ఖాళీగా ఉన్న సబ్జెక్టు టీచర్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా విద్యా బోధనలో పలు మార్పులు చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందజేస్తామని బట్టి చదువులు కాకుండా ఉన్నతమైన విద్యను అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు అందచేయడంతో పేద విద్యార్థులకు మేలు చేకూరుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏటి తులసి పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు యాదగిరి, భూపాల్ రెడ్డి, ఉమారాణి, హాస్టల్ వార్డెన్ గణేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మమత, అంగన్వాడి టీచర్లు రజిత, నర్సవ్వ, రహేన బేగం పాల్గొన్నారు.

ఈ నెల 16న టీపీటీఎఫ్ విద్యా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-నంగునూరు

టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సు విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నమల్ల రాములు పిలుపునిచ్చారు. మండల శాఖ అధ్యక్షులు పోనమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ విద్యా సదస్సు కరపత్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16 న గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక "ఉపాధ్యాయ దర్శిని" ప్రధాన సంపాదకులు ప్రకాష్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో "సంక్షేమంలో సామాజిక విలువలు" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, "విద్యారంగ సంక్షోభం -కర్తవ్యాలు" అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ. నర్సింహారెడ్డి, ఆటపాటబిమాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క వక్తలుగా ప్రసంగిస్తారన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు,సాహిత్య అభిమానులు హాజరై విద్యా సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ ఏ. సత్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ కోరమైన రవి, నర్మెట పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొట్టిపత్రి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు మన్మోహన్ రెడ్డి,రాజ్ కుమార్,అశోక్, జనార్ధన్ రెడ్డి,అశోక్ కుమార్,గణేష్ ,నరేందర్ ,పవన్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సహాయం అందించాలి

- సాదా సీదాగా మండల సర్వ సభ్య సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయంతో పాటు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఎంపీపీ జాప అరుణా దేవి తీర్మానం ప్రవేశ పెట్టగా ఎంపీటీసీ సభ్యులు ఆమోదం తెలిపారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాప అరుణా దేవి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం సాదా సీదాగా జరిగింది. వ్యవసాయము, పశు పోషణ, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యుత్తు శాఖ, మిషన్ భగీరథ, విద్యా శాఖ మంత్రి తమతమ నివేదికలను చదివి వినిపించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరు అయ్యే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సైతం సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరు కావడం ఎంటనీ ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రెవిన్యూ, అటవీ శాఖ, ఇరిగేషన్, ఆర్టీసీ,ఈజీఎస్,ఆర్ అండ్ బీ, ఉద్యానవన శాఖ, ఎక్సైజ్ శాఖ, మత్స్యపట్టు పరిశ్రమ శాఖ అధికారులకు నోటీసులు పంపుతామని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ సమాధానం ఇచ్చారు.ఈ సమావేశంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుకా,సోసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యుడు రహీం పాషా, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ విద్యా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-గజ్వేల్

టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక "ఉపాధ్యాయ దర్శిని" ప్రధాన సంపాదకులు ప్రకాష్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో "సంక్షేమంలో సామాజిక విలువలు" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, "విద్యారంగ సంక్షోభం -కర్తవ్యాలు" అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ. నరసింహారెడ్డి ఆటపాటమాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, వక్తలుగా ప్రసంగిస్తారన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, సాహిత్య అభిమానులు హాజరై విద్యా సదస్సును విజయవంతం చెయ్యాలన్నారు.

విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు అందుబాటులో ఉన్న యూనిఫామ్స్‌ను ఎంపీపీ నిర్మల ముఖ్య అతిథిగా హజరై బోధన సిబ్బందితో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సురేశ్ బాబు, ఉపాధ్యాయులు నిర్మల, రూపదేవి, సరస్వతి, నర్సమ్మ, నగేశం, రవూఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీల్ చైర్‌లో వచ్చి పుస్తకాల పంపిణీ..

బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి గత కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడింది. ప్రధానోపాధ్యాయురాలు రేవతి వీల్ చైర్ లో హజరై విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీలో పాల్గొనడం విధుల నిర్వర్తనలో చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది.

ఎక్స్ వేదికగా ఆనందం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- బాలికలను చూస్తుంటే ఆనందం కలుగుతుంది
- ఊరికి కిలో మీటర్ దూరంలో ఉన్న పాఠశాలకు రూపాయి ఖర్చు లేకుండా వెళ్లగలుగుతున్నారు





నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఈ బాలికలను చూస్తుంటే ఆనందం కలుగుతుందని సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆనందం వ్యక్తం చేస్తూ పోస్ట్ చేశారు. ఊరికి కిలో మీటర్ దూరంలో ఉన్న పాఠశాలకు రూపాయి ఖర్చు లేకుండా వెళ్లగలుగుతున్నారని, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ పథకం వల్ల బాలికలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తున్నారని, బాలికలు తమ ఆధార్ కార్డులతో సంతోషం వ్యక్తం చేస్తూ పాఠశాలకు వెళ్తూ ఉన్న ఫోటోలను సీఎ ం రేవంత్ రెడ్డి తన ఎక్స్ వేదికలో పోస్ట్ చేశారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాన దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని రక్తనిధి కేంద్రంలో వక్తులచే రక్తం ఇప్పించినట్లు జిల్లా జాయింట్ ట్రజరర్ ఫుల్లూరి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రక్త దాతలు గండే శ్రీనివాస్, యముషని శ్రీనివాస్ లు రక్తం ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు మర్యాల వాణి, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ స్వాతి, పాతలజికల్ మరియు ఇన్చార్జు కనుక చంద్రం, రమేష్, ఆంజనేయులు ,ఇమ్రాన్, ప్రణీత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో జరిగే విద్యా సదస్సు విజయవంతం చేయాలని టీపిటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి తిరుపతిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం పట్టణంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో విద్యా సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16న ఉదయం 10 గంటలకు గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపీటీఎఫ్ మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా, టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో "సంక్షేమంలో సామాజిక విలువలు" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, "విద్యారంగా సంక్షోభం కర్తవ్యాలు" అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ. నరసింహారెడ్డి, ఆటపాటబిమాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క లు వక్తలుగా ప్రసంగిస్తారని అన్నారు. కరపత్రాల ఆవిష్కరణలో పట్టణ శాఖ అధ్యక్షులు పి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే. కృష్ణ , నాయకులు అశోక రెడ్డి , అంజిరెడ్డి, పద్మావతి, శ్రీలత ,కృష్ణవేణి, జ్యోతి, శశికళ ,ఉజ్వల, సరస్వతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల తలంబ్రాలు అందుకున్న రమేష్ భూమిక దంపతులు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

భద్రాచల దేవస్థానం ముత్యాల తలంబ్రాలను గజ్వేల్ నవతెలంగాణ రూరల్ పాత్రికేయులు చెక్కల రమేష్ భూమిక దంపతులు అందుకున్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణం జర్నలిస్టు కాలనీ వారి స్వగృహంలో శ్రీ రామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ముత్యాల తలంబ్రాలను సీతారాముల శేష వస్త్రాలను నవతెలంగాణ గజ్వేల్ రూరల్ సీనియర్ పాత్రికేయ దంపతులకు అందజేశామన్నారు. తన కలం ద్వారా నిజాన్ని నిర్భయంగా వ్రాసి నవ తెలంగాణ పేదల పత్రిక అని మరోసారి రుజువు చేశారన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసం పనిచేసే పత్రికలో వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ భద్రాచల రామయ్య ని కోరుకుంటున్నానన్నారు. వారికి ఈ తలంబ్రాలను అందజేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ భద్రాచల రాముని తలంబ్రాలు ఎంతో పవిత్రమని పట్టణంలోని ప్రముఖులతో పాటు, పాత్రికేయులకు పంపిణీ చేశామని తెలిపారు.

రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణం జిల్లా ఆస్పత్రిలో ప్రపంచ రక్త దానం దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నిండు ప్రాణాలు కాపాడాలంటే అందుబాటులో రక్తం ఉండాలని ఆయనన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని, మనకు అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు వివిధ రకాల ఆపరేషన్లు చేయించే సమయంలో రక్తం అవసరముటుందన్నారు. అలాంటి సమయంలో వ్యక్తికి రక్తదానం చేసి నిండు ప్రాణాలను రక్షించవచ్చున్నారు. జిల్లా ఆసుపత్రిలో గజ్వేల్ సూపరిండెండెంట్ సాయికిరణ్ మాట్లాడుతూ దగ్గర్లో రక్త నిల్వ కేంద్రం ఉందని రక్తం అవసరం ఉంటే సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ అండ్ ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ నవీన్, డాక్టర్ ప్రణయ్ రాజ్, బాల్ బేర్ సింగ్, డాక్టర్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఏవో సీనియర్ అసిస్టెంట్ డాన్యెల్, ప్రాంతాల జస్ట్ డాక్టర్ భవాని సాగర్, శివ, కిషోర్, దేవేందర్, రాజ్ మోహన్ రాజ్, భాను రాము, అశోక్, శాంతి కుమారి, అరుణ, వాసుదేవ్, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్ష నిర్వహించాలి

- ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్



నవతెలంగాణ-సిద్దిపేట

నీటి పరీక్షను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం మళ్లీ నిర్వహించాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అజ్మత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాషాద్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాలలో అవకతవకలు జరిగిన కారణంగా అనేక మంది విద్యార్థులు ఆందోళనతో ఉన్నారన్నారు. పరీక్షను వెంటనే రద్దు చేసి మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వనికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల భవిష్యత్తుపై లేదన్నారు. జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం, ఎన్ టి ఏ కారణమన్నారు. దేశంలో 12 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందని అన్నారు. దేశం మొత్తంలో 6 వేల పరీక్ష సెంటర్లో పరీక్ష జరిగితే హర్యానాలో ఒకే సెంటర్లో 8 మందికి మొదటి స్థానం రావడం జరిగిందన్నారు. విద్యార్థులకు సరియైన న్యాయం చేయకపోతే ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాయి ప్రతాప్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నిశాంత్, రూరల్ మండల అధ్యక్షుడు రాజు, వినయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ నులి పురుగులనివారణ కార్యక్రమం సందర్భంగా గజ్వేల్ మండల అధికారుల సమన్వయ సమావేశంలో ఉప మండలం అధ్యక్షులు శ్రీ. కృష్ణ గౌడ్ మాట్లాడుతూ. నులి పురుగుల వలన పిల్లలోసాదారణంగా కడుపు నొప్పి వస్తుందన్నారు. రక్తహీనత,పోషకాహార లోపము ఏర్పడును అని, వాటి నివారణకు . పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు అల్బెండ జోనల్ మాత్రలు.అంగన్వాడి కేంద్రాల్లో, పాఠశాలల్లో . అంగన్వాడీ టీచర్లు దృష్టి పెట్టాలన్నారు. ఉపాధ్యాయులు, ఆశాలు,ఏ.ఎన్.ఎమ్ 20.06.24 జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం రోజు మింగించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగి ఉంచాలి అని చెప్పారు. ఈకార్యక్రమంలో డా బార్బీ సింగ్ ,డా ప్రమయ్ రాజ్, సి.డి.పి.ఒ.సరిత, సి.హెచ్.ఒ. ఖాసీం హెచ్ ఈ ఓ.సత్యనారాయణ, ఆఫీస్ సూపరింటెండెంట్.మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బేగంపేట రోడ్డు బురదమయం

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- 6 నెల్లుగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు



నవతెలంగాణ-బెజ్జంకి: మండల కేంద్రం నుండి బేగంపేట వెళ్లే ప్రధాన రోడ్డు శుక్రవారం కురిసిన వర్షానికి గూడెం కల్వర్టు వద్ద నీరు నిలిచి పూర్తిగా బురదమయమైంది. దీంతో వాహనదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఆరు నెల్లుగా సంబంధిత గుత్తేదారు రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం వహించడం వల్లే అర్ధాంతరంగా పనులు నిలిచిపోయాయని.. ప్రభుత్వం మారిన రోడ్డు దుస్థితి మారడం లేదని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తున్న సంబంధిత గుత్తేదారుపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి అర్ధాంతరంగా నిలిచిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరిత గతిన పూర్తి చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు.

అక్రమ ఇసుక రవాణ ట్రాక్టర్ల పట్టివేత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్ఐ క్రిష్టారెడ్డి శుక్రవారం తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణ చేసే వాహనలపై చట్టపరమైన చర్యలు చేపడుతామని ఎస్ఐ హెచ్చరించారు.

ఇసుక రవాణకు అడ్డుకట్ట..

మోయతుమ్మెద వాగు నుండి అక్రమ ఇసుక రవాణను అరికట్టడానికి జేసీబీ యంత్రంతో గుంతలు తవ్వి అడ్డుకట్ట వేసినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.రవాణాదారులు సాహసంతో అడ్డుకట్టను ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణ చేపడితే కఠినంగా వ్యవహరిస్తామని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

రక్తదాత స్ఫూర్తి ప్రదాత



నవతెలంగాణ -నంగునూరు

అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగదాం భాను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదకొండు సార్లు రక్తదానం, ఒకసారి రక్త కణాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఎంతోమంది రక్తం తక్కువ ఉండి ప్రాణాలతో కొట్టు ముట్టాడుతున్న వారికి ఇప్పటి వరకు 98 మందితో రక్తం ఇప్పించడం జరిగిందని చెప్పారు.మనం ఇచ్చే రక్తం వారికే కాకుండా వారి కుటుంబాన్ని రక్షించిన వాళ్ళమవుతామనే ఆశయంతో తమ వంతుగా సహాయం చేస్తున్నానని చెప్పారు. 18 సంవత్సరాలు పైబడినవారు యువత ఎవరైనా రక్తదానం చేయవచ్చని తెలిపారు. ఇప్పటివరకు మీరు రక్త దానం చేయకపోతే రక్తదానం చేస్తారని ఆశిస్తున్నాను .ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం కావాలంటే తనకు కాల్ 9959873517 చేస్తారని కోరుకుంటున్నానన్నారు.......

మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ల సర్వే



నవతెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి, లింగాపూర్, గ్రామాలలో మిషన్ భగీరథ నల్లాల సర్వే ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రామ్మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ నల్లా కలెక్షన్ ఎన్ని ఉన్నాయో ఇంటింటికి వెళ్లి సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పించినట్లు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహినిద్దీన్, పంచాయతీలు రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చేతులు నేర్వాలి అక్షరాలు



- ఎంపీటీసీ లక్ష్మీనారాగౌడ్

నవతెలంగాణ- దుబ్బాక

చిన్నారి చేతులు అక్షరాలు నేర్వాలని, చదువుతోనే జీవితంలో ఉన్నత శిఖరాలు సాధ్యమని ఆకారం ఎంపీటీసీ సభ్యురాలు పోలబోయిన లక్ష్మీ నారాగౌడ్ అన్నారు.చదవాల్సిన వయసులో పిల్లలను పనికి పంపవద్దని తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని ఆకారంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన 'జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా ఏంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ నారాగౌడ్ పాల్గొన్నారు. చిన్నారులచే పలక బలపం పట్టించి 'సామూహిక అక్షరాభ్యాసం' చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.బాలమోహన్, పంచాయతీ కార్యదర్శి రేఖ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మౌనిక, ఉపాధ్యాయులు భగవాన్ పలువురు పాల్గొన్నారు.

నిలిచిన మురుగునీరుకు తాత్కాలిక తరలింపు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో గత కొద్ది నెలలుగా నిలిచిన మురుగునీరు తరలింపునకు గ్రామ పంచాయతీ సిబ్బందితో తాత్కాలిక చర్యలు చేపట్టామని ఎంపీడీఓ లక్ష్మప్ప శుక్రవారం తెలిపారు. శాశ్వత పరిష్కారానికి సంబంధిత జిల్లాధికారులకు నివేదిక రూపొందించి పంపించినట్టు ఎంపీడీఓ లక్ష్మప్ప తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి తాడెం లాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మత్యుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు పాములపర్తి కరుణాకర్, గణేష్,బాబు, కిషోర్, సాయి కుమార్, రాజు తదితరులు ఉన్నారు

మున్సిపల్ సాధారణ సమావేశం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పారిశుధ్య నిర్వహణ, వాహనాల రిపేరింగ్, నీటిసరఫరా, కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు, పలు బిల్లులు, పట్టణంలోని పలు సమస్యలపైన చర్చించి నట్లు, సీసీ రోడ్లు, కల్వర్టులు, మరమత్తులు గురించి నిర్ణయాలు తీసుకున్నట్లు కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం,మంగోలు చంటి,ఆడెపు నరేందర్, యాట కనకవ్వ,జుబేద ఖాతున్,ఇన్నమ్మ ముస్త్యాల తార, తుమ్మలపల్లి లీలా,పచ్చిమడ్ల సతీశ్,తోపాటు కో ఆప్షన్ మెంబెర్స్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతుకు తీవ్ర గాయాలు



నవ తెలంగాణ- రాయపోల్

విద్యుత్ షాక్‌తో రైతుకు తీవ్ర గాయాలైన సంఘటన దౌల్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రైతు గుండెకాయ గణేష్ తన వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. విద్యుత్ షాక్ వల్ల తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానిక రైతులు 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగ దౌల్తాబాద్ 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాను, పైలట్ నర్సింలు అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం గజ్వేల్ ఏరియా ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

పనుల్లో రైతులు బిజీ ...

నవ తెలంగాణ - న్యాల్ కల్

మండల పరిధిలోని ఖరీఫ్ వ్యవసాయ పనుల్లో పత్తి సోయా కందులు వేసే పనుల్లో రైతులు బిజీ బిజీ అయ్యారు వర్షం కురవడంతో పొలాల్లో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు హద్నూర్ , రేజింతల్ , చాల్కి , టేకుర్ , మామిడిగి , ఆయా గ్రామాల్లో ఈదురుగాలులు విడిచి వర్షం కురిసింది. అయితే రాత్రి వేళల్లో వర్షం కురిస్తే విద్యుత్ కట్ చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ..దీనిపై అధికారులు తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్తులు కోరారు.

ఎన్నికల కోడ్ ముగిసినా



కొండా లక్ష్మణ్ బాపూజీకి తొలగని ముసుగు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని అస్తాబల్ ఎఫ్ఆర్ఎస్ ఫల పరిశోధన కేంద్రం గేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ఎన్నికల కోడ్ వల్ల అధికారులు ముసుగు వేశారు. ఎన్నికల కోడ్ ముగిసినా నేటికీ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ముసుగు తొలగలేదు. జిల్లా కేంద్రంలోని అధికారుల పనితనం ఏ విధంగా ఉందో అద్దం పడుతుందని పలువురు అనుకుంటున్నారు.

స్టిక్కరింగ్ లేని ఆటోలు తిరగడానికి వీలులేదు



జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కరింగ్ లేని ఆటోలు జిల్లాలో తిరగడానికి వీలులేదని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. శుక్రవారం పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్రైమ్ రివ్యూపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కరింగ్ లేని ఆటోలు జిల్లాలో తిరగడానికి వీలులేదని, జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఆటోకు స్టిక్కరింగ్ తప్పని సరిగా వేయించాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్)లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు పరిమిత లిమిట్ లో వుండాలని, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలని, ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి కమ్యూనిటి పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, జిల్లా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైనట్లైతే వెంటనే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రోడ్డు నిర్మాణంలో ఏవైనా సమస్యలుంటే సంబందిత అధికారులు ఆర్.టి.ఎ., యన్.హెచ్.ఎ. ఐ., జిల్లా రోడ్డు సేఫ్టీ అధికారులతో చర్చించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎవరైనా జంతువుల అక్రమ రవాణ చేసినట్లయితే చట్ట రీత్యాకఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



అర్థమయ్యే రీతిలో విద్యా బోధన

నవ తెలంగాణ -కంది

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులే ఉదాహరణ అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కంది మండలం, కంది,కాశీపూర్ , చెర్లగూడెం, గ్రామంలోని, మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల్లో సామూహిక అక్షరాభ్యత కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులతో జిల్లా కలెక్టర్ అక్షరాభ్యాసం చేయించారు . అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వా పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులతో చక్కటి ప్రణాళికతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయడం జరుగుతుందని అన్నారు . ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు . విద్యార్థులకు యూనిఫార్మ్ ను మహిళా సంఘాల ద్వారా కుట్టించే ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే పాఠశాల పనులలో అందర్నీ భాగస్వామ్యం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ,తహసీల్దార్ విజయలక్ష్మి , ఉపాధ్యాయురాలు సద్గుణ ,ఎంఇ ఓ వెంకటనర్సింలు , మండల నోడల్ అధికారి జోగప్ప, అమ్మఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ , ఉపాధ్యాయులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదని పేపర్ లీకేజీ పై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ , జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పొందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు పక్కదారి పట్టించడమేనని అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఏకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కళ్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ జీతం, జీవన భృతి పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఆశా వర్కర్,ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోంచి తొలగించాలి

టీసీఎఫ్ జిల్లా ఈసీ మెంబర్ బండమీది మల్లయ్య

నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వం నుంచి వచ్చే జీతంతో పాటుగా బీడీ కార్మికులకు అందించే జీవన భృతిని,ఉపాధి హామీ కూలీ డబ్బులను పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని టీసీఎఫ్ జిల్లా ఈసీ మెంబర్ బండమీది మల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ మారి వసంత, ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆమె భర్త మారి వెంకటయ్య గత కొన్నేళ్లుగా ప్రభుత్వం నుంచి వచ్చే జీతాన్ని తీసుకోవడంతో పాటుగా అర్హులైన నిరుపేదలకు అందించే బీడీ కార్మిక జీవన భృతి,ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు కలిగి ఉండి ఉపాధి కూలీ డబ్బులను అక్రమంగా పొందుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వం నుండి జీతం పొందుతున్న వ్యక్తులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడం చట్టరీత్యా నేరమన్నారు.ఇప్పటివరకు వీరు పొందిన ఉపాధి హామీ కూలీ డబ్బులు, బీడీ కార్మిక జీవనభృతి డబ్బులను రికవరీ చేసి వీరిరువురిపై, అలాగే వీరికి సహకరించిన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 10 న దుబ్బాక ఎంపీడీవో, సిద్దిపేటలోని డీఆర్ డీఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వాన్ని మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ గృహ జ్యోతి పథకం



కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్తు శాఖ డి ఈ కి వినతి పత్రం అందజేత

నవ తెలంగాణ - పటాన్ చెరు

రాష్ట్రంలో బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గహజ్యోతి పథకం అర్హులందరికీ వర్తింప చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డీఇని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీఈ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ గహజ్యోతి పథకం ద్వారా పటాన్ చెరు నియోజకవర్గంలో ని 9 డివిజన్ల పరిధిలో 32 వేల గహ జ్యోతి పథకం లబ్దిదారులకు నెలకు కోటి 24 లక్షల రూపాయల మాఫీ అవుతుందన్నారు. 200 యూనిట్ల లోపు గహ జ్యోతి పథకం కింద తీసుకొచ్చిన పథకంతో పటాన్ చెరు నియోజకవర్గ డివిజన్లో సుమారు 32 వేల మంది లబ్దిదారులు లబ్ధి పొందుతున్నారని దీని ద్వారా నెలకు సుమారు కోటి 24 లక్షల రూపాయలు వారు బిల్లు కట్టకుండా ప్రభుత్వం మాఫీ చేస్తుందని అన్నారు అలాగే ఎన్నికల కోడ్ వల్ల కొంతమంది అర్హులు మిగిలిపోయారని అర్హులైన వారందరినీ గుర్తించి గహ జ్యోతి పథకం గుర్తింపచేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి మతిన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎస్.కే అతిక్, పట్టణ కార్యదర్శి అబ్దుల్ భాష, శ్రీనివాస్ ముదిరాజ్, హనుమంతు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవ తెలంగాణ - పటాన్ చెరు

ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిట్కుల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు మంజుల శ్రీశైలం యాదవ్, మాధవి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మండల విద్యాధికారి రాథోడ్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న రాములు, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి



ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్

నవతెలంగాణ-చేర్యాల

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చేర్యాల మండల విద్యా శాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల విద్యా శాఖ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం జేరిపోతుల జనార్ధన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన కనీసం కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేరని, ఫోన్ ద్వారా ఎంఈఓ తో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్న కనీస చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ళ నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు చెట్ల సమ్మన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దుల సుమన్, చేర్యాల మండల నాయకులు యాసిన్ తదితరులు పాల్గొన్నారు..

అర్థశాస్త్రం అధ్యాపకునికి డాక్టరేట్



నవతెలంగాణ - మునిపల్లి

తెలంగాణ మోడల్ స్కూల్ మండల కేంద్రమైన మునిపల్లి లో అర్థశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు జి మంగూత్ కు డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలోని అర్థశాస్త్ర విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో వ్యవసాయంపై రైతుబంధు పథకం ప్రభావం అనే అంశంపై డాక్టర్ కే కృష్ణారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను విశ్వవిద్యాలయం మంగూత్ కు డాక్టరేట్ ను ప్రదానం చేసింది.. మంగూత్ డాక్టరేట్ పొందడం పట్ల మోడల్ స్కూల్ అధ్యాపక బృందం శుక్రవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపింది. మోడల్ లో పదవ తరగతి ఫలితాలు 10కి 10 జీపిఎ సాధించిన రామ్ శ్రీజ అనే విద్యార్థిని ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం కలిసి సన్మానించారు.

ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ -నంగునూరు

జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట గ్రామ పరిధిలోగల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 300 కోట్ల నిర్మాణ వ్యయంతో అయుల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నట్టు టిజి ఆయిల్ ఫెడ్ అధికారులు కలెక్టర్‌కి తెలిపారు. ఇప్పటివరకు పనులు మందకొడిగా సాగుతున్నందున అసహనం వ్యక్తం చేస్తూ నిర్ణీత కాల పరిమితి లోపు తప్పనిసరిగా ఆయిల్ పాం ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ఎట్టి పరిస్థితిలో పూర్తి చెయ్యాలని హెచ్చరించారు. అయిల్ ఫ్రెడ్ అధికారులు మ్యాప్‌ను చూపిస్తూ నిర్మాణ దశలను, ఇప్పటివరకు వాటర్ ట్యాంక్, పాం-పోండ్ నిర్మాణం, కార్యాలయం భవనం దాదాపు పూర్తి కావచ్చాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇక్కడ ఇసుక కొరత ఉన్నందున కమిషనర్ స్థాయిలో మాట్లాడి భూపాలపల్లి నుంచి ఇసుక డంపు చేసుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలపాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లు తమ కేటాయించిన పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట దిగుబడి మొదలవుతున్న క్రమంలో ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా పూర్తి చేస్తే రైతులకు లాభం చేకూర్చేలా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, టీజీ ఆయిల్ ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

విద్యాభివద్ధి కోసం పాఠశాలలపై సమీక్ష

నవతెలంగాణ - న్యాల్‌కల్

ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కావడంతో ... ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల ఎంఈఓ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు , ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఈనెల 19 తేదీ వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాం , నోటి పుస్తకాలు , అన్ని పాఠశాలకు అందజేయడం జరిగిందని ఎంఈఓ మారుతీ రాథోడ్ తెలిపారు హెచ్ఎంలు ఉపాధ్యాయులు సుధాకర్ , పాండయ్య , బ్రహ్మయ్య , విజయకుమారి , సోమశేఖర్ , ఆయా ఉపాధ్యాయులు ఉన్నారు ..

బీఆర్ఎస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేసరు శ్రీనివాస్ తల్లి మృతి చెందగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కుటుంబం సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయనతో పాటు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ - రామచంద్రాపురం:

నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని బాలాజీ గార్డెన్స్ లో ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ఫోటోగ్రాఫర్స్ ఐడి కార్డులు, నూతన ధరల పట్టికను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్ల ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, అసోసియేషన్ ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్‌ను కలిసిన కాలనీవాసులు

నవతెలంగాణ - రామచంద్రాపురం:

మెదక్ ఎంపీగా గెలుపొందిన రఘునందన్ రావు ను తెల్లాపూర్ మునిసిపాలిటీకి చెందిన బీమాక్ కాలనీ సభ్యులు శుక్రవారం కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమాక్ కాలనీలో ఉన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. త్వరలో కాలనీని సందర్శించి సహాయ సహకారాలు అందిస్తానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు తెలియజేశారని కమిటీ సభ్యులు తెలిపారు.

డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ - మునిపల్లి

మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో జరుగుతున్న డ్రైనేజీ పనులను శుక్రవారం నాడు ఎంపీడీవో డాక్టర్ హరి నందన్ రావు పరిష్కరించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. ఆయన వెంట ఇన్చార్జి ఎంపీఓ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

పంచాయతీలను పర్యటిస్తూ సమస్యల పరిశీలన

ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

నవ తెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గుంతపల్లి, మునిదేవుని పల్లి, మనసంపల్లి, కోనాపూర్, మాందాపూర్, శివన్న గూడెం గ్రామాలలో శుక్రవారం ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి పర్యటించారు. తన పర్యటనలో భాగంగా శానిటేషన్, మిషన్ భగీరథ హౌస్ హోల్డ్ సర్వే, మొక్కలకు తీసిన గుంతలు, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పాత టైర్లు వాడి పడేసిన కొబ్బరి బోండాలు నీళ్ల నిలువ ఉండకుండా చూడాలని, ప్లాస్టిక్ కవర్లు మూతలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమలకు నీటి స్థావరాలు లేకుండా నీటి తొట్టిలో నీటి నిల్వలు లేకుండా చేయాలని డెంగ్యూ మలేరియా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ వీరప్ప, ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన

నవతెలంగాణ-రాయపోల్

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య బోధన అందించడం జరుగుతుందని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. చంద్రయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలు ఎంతో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు అందరూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు విద్యాసాగర్,జీనత్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచల ముత్యాల తలంబ్రాలు పొందడం అదృష్టం

నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు శుక్రవారం గజ్వేల్ పోలీస్ డిపార్ట్మెంట్ బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సైదా అందరికీ ముత్యాల తలంబ్రాలను అందజేసిన అనంతరం మాట్లాడుతూ సాక్షాత్తు భద్రాచలం సీతారాముల ముత్యాల తలంబ్రాలు అందుకోవడం అదృష్టమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామకోటి రామరాజును ప్రత్యేకంగా అభినందించాడు. మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

అప్పాయి పల్లిలో అక్షరాభ్యాసం పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-రాయపోల్

దౌల్తాబాద్ మండలం అప్పాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, అక్షరాభ్యాసం ద్వారా విద్యార్థులకు ఓనమాలు నేర్పించడం జరిగిందని తాజా మాజీ ఉపసర్పంచ్ కేశబోయిన ప్రభాకర్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం అప్పాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం, ఏకరూప దుస్తుల పంపిణీ, పాఠ్య పుస్తకాల పంపిణీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోకే విద్యార్థులను పంపించాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, గ్రామస్తులు అశోక్, గణేష్, మల్లేష్ పాల్గొన్నారు.